తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-13- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 47 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి బలంగా అండగా నిలవాలి

- బీసీ రిజర్వేషన్ల కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలి
- బీసీ రిజర్వేషన్లకు రక్షణ కవచంలా నిలవాలి
- త్వరలో ఆర్డినెన్స్ జారీ
- సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన బీసీ నాయకులు
- సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి బలంగా అండగా నిలవాల్సిన అవసరం ఉందని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అభినంది స్తూ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం. నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, విప్ ఆది శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధు లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడు తూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న సంకల్పంతోనే ఇప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేసినట్టు తెలిపారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు నెల రోజుల్లోగా స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు చేయాల్సి ఉన్నందున, ప్రస్తుతం ఆర్డినెన్స్ జారీ చేయాలని నిర్ణయించామని చెప్పారు.

మిగతా 2లో..



## నల్సార్ స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ గవాయ్, సీఎం రేవంత్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా 22వ స్నాతకోత్సవ కార్యక్రమం ప్రతిష్టాత్మ కంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీఎస్ నరసింహలతో కలిసి ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకను నల్సార్ యూనివర్సిటీ చాన్సెలర్, హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్ అధ్యక్షతన నిర్వహించారు.

2లో..

## ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు కన్నుమూత



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
తెలుగు సినీ పరిశ్రమకు అపూర్వమైన నటనను అందించిన ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు ఇకలేరు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆరోగ్యం మృతికి దారి తీసింది.
750కి పైగా చిత్రాల్లో విభిన్నమైన పాత్రలు పోషించిన కోట శ్రీనివాసరావు, విలన్‌గా, హాస్యనటుడిగా, పాత్రా పాత్రలో మెప్పించిన నటనకు గాను 9 నంది అవార్డులను అందుకున్నారు. ఆయన మృతితో తెలుగు సినీ పరిశ్రమ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ప్రముఖ నటులు, దర్శకులు, నిర్మాతలు ఆయన మృతిపట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. కోట నటనను ప్రేక్షకులు ఎప్పటికీ మరిచిపోలేరని సినీ ప్రముఖులు గుర్తు చేస్తున్నారు.తెలుగు చిత్రసీమలో తనదైన ముద్ర వేసిన కోట శ్రీనివాసరావు లేని లోటు పూడ్చలేనిదని పలువురు అభిప్రాయపడ్డారు.



## సీఎం రాష్ట్రంలో ఉండేది తక్కువ ఢిల్లీలో ఎక్కువ

- గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించాలంటూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన కవిత
- చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ...?
- ఇందిరమ్మ ఇళ్ల కమిటీలల్లో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారు
- రేషన్ షాప్‌ల్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే..
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



2లో..

## ఆ సమయంలో జైల్లో ఉన్న కవిత పోరాటం ఎప్పుడు చేశారు?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను తాము చేపట్టిన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జైలులో ఉన్నా రని, ఆమె ఎప్పుడు పోరాటం చేశారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వే షన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై టీపీసీసీ చీఫ్ స్పందించారు. పదేళ్ల అధికారంలో ఉన్న బీఆ ర్ఎస్ బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదని విమర్శించారు.

2లో..



## రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు

### మంత్రి ప్రభాకర్



**నల్లగొండ: తెలంగాణ ముచ్చట్లు:**
తెలంగాణలో రవాణా శాఖలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. వాహనాల ఫిట్‌నెస్, డ్రైవింగ్‌పై అవగాహన లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇవాళ (శనివారం) నల్లగొండలో మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. తెలంగాణలో 17 ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్‌లు నిర్మిస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి పొన్నం ప్రభాకర్. 15 సంవత్సరాలు దాటిన వాహనాలు స్క్రాప్‌కి వెళ్తున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. రాష్ట్రం వాహన సారథిలోకి ఎంట్రీ అయిందని చెప్పారు. వాహనాల ఫిట్‌నెస్, పొల్యూషన్ అన్నీ వాహన సారథిలో చూసుకోవచ్చని తెలిపారు. ఏఐ ద్వారా డ్రైవింగ్ లైసెన్స్‌లు ఇచ్చేలా చేస్తున్నామని అన్నారు. యాక్సిడెంట్‌లు చేస్తే లైసెన్స్‌లు వెంటనే రద్దు చేస్తున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఆటోమేటిక్ టెస్టింగ్ స్టేషన్, స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకువచ్చామని నొక్కిచెప్పారు. డ్రైవింగ్ ట్రైనింగ్ సెంటర్లు వస్తున్నాయని అక్కడ ట్రైనింగ్ తీసుకున్న తర్వాతనే లైసెన్స్‌లు వస్తాయని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



## కల్తీ కల్లు బాధితులకు డయాలసిస్

- నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కల్తీ కల్లు బారిన పడిన 33 మంది
- ఇప్పటికే కిడ్నీ పనిచేయని బాధితుల సంఖ్య తొమ్మిది మందికి చేరింది
- ఇప్పటి వరకు తొమ్మిది మంది మృత్యువాత

హైదరాబాద్: కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో బాధితులకు వైద్యం కొనసాగుతోంది. కల్తీ కల్లు బారిన పడిన వారిలో 33 మంది నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న వారిలో కిడ్నీ బాధితుల సంఖ్య పెరుగుతోంది. ఇప్పటికే కిడ్నీ పనిచేయని బాధితుల సంఖ్య తొమ్మిది మందికి చేరింది. ఇప్పుడు తాజాగా మరో ఇద్దరు బాధితులకు కూడా డయాలసిస్ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మరోవైపు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో 11 మంది ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఇంకో 12 మందిని అబ్జర్వేషన్‌లో ఉంచి చికిత్స అందిస్తున్నారు డాక్టర్లు.
మరో 19 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఈ కల్తీ కల్లు ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మృత్యువాత పడిన విషయం తెలిసిందే. ఇక కల్తీ కల్లు ఘటనలో ప్రధాన నిందితుడు కూన సత్యం గౌడ్‌ను కూకట్‌పల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

3లో..

## దృశ్యం సినిమా ప్రేరణతో అత్తను చంపిన అల్లుడు


- దృశ్యం 2 సినిమా ప్రేరణతో అత్తను హత్య చేయించిన అల్లుడు
- గతంలో వ్యాపారాలు చేసి దెబ్బతిన్న అల్లుడు
- నష్టాల నుంచి కోలుకునేందుకు ఇన్సూరెన్స్ వస్తుందని పథకం ప్రకారం హత్య



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
దృశ్యం 2 సినిమా ప్రేరణతో ఓ వ్యక్తి సొంత అత్తను హత్య చేశాడు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్య చేయించిన సంఘటన సిద్దిపేట జిల్లాలో తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలో చో టుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ అనురాధ కేసు వివరాలు తెలిపారు.

2లో..

## ఎవరికి చెప్పొద్దంటూ రూ.18.50 లక్షల టోకరా



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**
మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండలం ముచ్చింతల గ్రామానికి చెందిన కల్వ కన్న య్య వ్యాపారం చేసుకుంటూ జీవనం సా గిస్తున్నాడు. అయితే గత నెల 19వ తేదీన గుర్తుతెలియని వ్యక్తి తాను పోలీస్ డిపార్ట్ మెంట్ నుంచి మాట్లాడుతున్నాను అని కన కయ్యకు కాల్ చేశాడు. మీ ఆధార్ కార్డ్ మిస్ యూస్ అయిందని, మీ ఫోన్ నెంబర్ ట్రాక్ చే స్తున్నారని చెప్పారు. మీ ఫోన్ నెంబర్ కొత్తది తీసుకొని ఏటీఎం ద్వారా ఎవరో అమౌంట్ డ్రా చేశారని నమ్మించారు. మీ పేరు మీద కేసు బుక్ అయింది. బెంగళూరులోని గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ చేస్తు న్నామని బెదిరించారు. మేం చెప్పినట్లు చేస్తే మీరు ఈ కేసుల నుంచి బయటపడతారని నమ్మించారు. అంతేకాకుండా ఇది నేషనల్ సీక్రెట్ మీరు ఎవరికైనా చెప్పినట్లయితే ఈ కేసు నుంచి బయటకురాలేరని కూడా నమ్మ బలికారు. అలాగే మీ మీద నాన్ బెయిలబు ల్ వారెంట్ ఇష్యూ అయింది, మీరు జైల్లో ఉండాల్సి వస్తుందని భయాందోళకు గురి చేశారు. తాము చెప్పినట్లు విని ఎవరికి చెప్ప వద్దని ఒప్పించారు.

మిగతా 3లో..

తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# నల్సార్ స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ గవాయ్, సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ ప్రసంగించారు. హైకోర్టు న్యాయమూర్తులు, మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయవేత్తలు, విశ్వవిద్యాలయ వైస్ చాన్సెలర్ శ్రీకృష్ణ దేవరావుతో పాటు పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యారంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్యమంత్రి గోల్డ్ మెడల్స్ బహూకరించగా, జస్టిస్ సుజయ్ పాల్ ఎల్ఎల్ఎం, ఎంబీఏ, బీఏ ఎల్ఎల్బీ (హానర్స్), పీజీ డిప్లొమా పొందిన విద్యార్థులకు పట్టాలు ప్రదానం చేశారు. చట్ట సంబంధిత అంశాలపై నిపుణులు రచించిన పలు పుస్తకాలను ఈ వేదికపై ఆవిష్కరించారు.

### జస్టిస్ గవాయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ముఖ్యమంత్రి

నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా 22వ స్నాతకోత్సవంలో పాల్గొనడానికి హైదరాబాద్ వచ్చిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగింది. స్నాతకోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి, కార్యక్రమానికి వచ్చిన జస్టిస్ గవాయ్‌తో సందర్భానుకూలంగా మట్లాడారు.





# రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి బలంగా అండగా నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

గతంలో చేసిన పంచాయతీ రాజ్ చట్టంలో 50 శాతం రిజర్వేషన్ గరిష్టంగా ఉండాలన్న నిబంధనను సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకువచ్చే ఉద్దేశం వెల్లడించారు. ఎవరైనా రిజర్వేషన్లను సవాలు చేస్తే, నిష్ణాతులైన న్యాయవాదులతో వాదనలు వినిపిస్తామని స్పష్టం చేశారు.

బీసీ రిజర్వేషన్లపై తమ నిబద్ధత పటిష్ఠంగా ఉన్నదని, దానిపై ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. రాష్ట్రంలో పూర్తిగా శాస్త్రీయంగా, పారదర్శకంగా కులగణన చేపట్టినట్టు తెలిపారు. ఫిబ్రవరి 4న సామాజిక న్యాయ దినోత్సవంగా ప్రకటించారని చెప్పారు.

తెలంగాణలో చేపట్టిన కులగణన దేశాన్ని ప్రభావితం చేసిందని, దాని ఒత్తిడితో కేంద్రం 2026 జనగణనలో కులగణనను చేర్చిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లకు 9వ



షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదని గుర్తుచేశారు. రిజర్వేషన్లను కాపాడుకునే విషయంలో అన్ని చర్యలు తీసుకుంటామని, అందరూ కలిసి కట్టుగా ముందడుగు వేయాల్సిన అవసరం ఉందని అన్నారు.



# ఆ సమయంలో జైల్లో ఉన్న కవిత పోరాటం ఎప్పుడు చేశారు?

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన రిజర్వేషన్ల పెంపును కవిత తన విజయంగా చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆమె చెబుతున్న మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోందని ఎద్దేవా చేశారు. తీహార్ జైల్లో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారని నిలదీశారు. అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలని అభినందించేందుకు కూడా కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న



బీజేపీకి మద్దతు పలికిందని తెలిపారు. కానీ బీసీలకు మేలు జరిగే ఈ నిర్ణయంపై మాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉందని అన్నారు.

# సీఎం రాష్ట్రంలో ఉండేది తక్కువ ఢిల్లీలో ఎక్కువ

రంగారెడ్డి, (తెలంగాణ ముచ్చట్లు)

జిల్లాలోని కేశంపేట మండలం కాకునూర్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గృహలక్ష్మి పథకాన్ని వెంటనే ప్రారంభించాలంటూ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉండేది తక్కువని.. ఢిల్లీలోనే ఎక్కువగా ఉంటారని వ్యాఖ్యలు చేశారు. చదువుకునే విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వస్తే ఆడపిల్ల పెళ్ళికి లక్ష నగదుతో పాటు తులం బంగారం అన్నారని.. ఈ 18 నెలల్లో ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ జపం చేయడం తప్ప పాలన తెలీదంటూ విమర్శించారు. ఇందిరమ్మ



ఇళ్ల కమిటీలల్లో మొత్తం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే ఉన్నారని అని ఆరోపించారు. సీఎం సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌లో అంబులెన్సులలో కనీసం డీజిల్ పోసే పరిస్థితి లేదని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే రెండు లక్షల కోట్ల అప్పు చేసిందని తెలిపారు. రేషన్ షాప్‌ల్లో ఇస్తున్న సన్న బియ్యంలో 50 శాతం దొడ్డు బియ్యమే అని నిరూపిస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరారు. ఫ్రీ బస్సు పేరున గ్రామాలకు బస్సులు తగ్గించారని ఫైర్ అయ్యారు. ఈ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వం కాదని.. వెంటపడి పని చేయించుకోవాలని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు.



# మరోసారి బీసీలని మోసం చేస్తున్న రేవంత్ సర్కార్

ఢిల్లీ, (తెలంగాణ ముచ్చట్లు):

బీసీలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే. లక్ష్మణ్ ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో తీర్మానం చేయడం అంటే బీసీలను మరోసారి మోసగించడమేనని విమర్శించారు. ఇవాళ (శనివారం) ఢిల్లీ వేదికగా లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండిరగ్‌లో ఉన్నప్పటికీ ఆ బిల్లుపై ఏమి తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏంటని ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి పూర్తి స్వేచ్ఛ ఆయా రాష్ట్రాలకు ఉందని నొక్కిచెప్పారు లక్ష్మణ్.



రిజర్వేషన్లు కల్పించేందుకు ఒక ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఏ కులానికి సంబంధించిన జనాభా ఎంత ఉందో లెక్కలు తేలిస్తే న్యాయస్థానాల్లో వాదన నిలబడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదని నిలదీశారు. కులాలకు సంబంధించిన జనాభా ప్రామాణిక గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలో కమిషన్ బాధ్యతలను ఎందుకు సరిగ్గా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వివిధ కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లక్ష్మణ్. 2021లో వికాస్ కిషన్‌రావు వర్సెస్ మహారాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కేసులో స్థానిక సంస్థల రిజర్వేషన్లకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కేటాయించినప్పుడు 50 శాతానికి మించకూడదనే నిబంధనను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాటించిందా అని నిలదీశారు. బీఆర్ఎస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రిజర్వేషన్ల పేరుతో బీసీలను గతంలో వంచించాయని మండిపడ్డారు. ఇప్పుడు ఇదేవిధంగా రేవంత్‌రెడ్డి బీసీలను దగా చేసి ఓట్లు దండుకొనే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు లక్ష్మణ్.

కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలపెట్టుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటి వరకు నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన కనీస ప్రస్తావన ఎందుకు చేయలేదని నిలదీశారు. సెప్టెంబర్‌లోపు బీసీ రిజర్వేషన్లను తేల్చాలని తెలంగాణ హై కోర్టు ఆదేశించిందని.. కాబట్టే ఎన్నికలు త్వరగా నిర్వహించి మరోసారి బీసీలని మోసం చేయడానికే రేవంత్‌రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని విమర్శించారు. రాష్ట్రపతి దగ్గర 42శాతం రిజర్వేషన్‌లకు సంబంధించిన బిల్లు పెండిరగ్‌లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకువస్తే.. ఆ బిల్లుకి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని ప్రశ్నించారు.

# దృశ్యం సినిమా ప్రేరణతో అత్తను చంపిన అల్లుడు

(మొదటి పేజీ తరువాయి)

తొగుట మండలంలోని పెద్ద మాసాన్ పల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ తన అత్తమ్మ రామవ్వ పేరు మీద మార్చి నెలలో పోస్టాఫీస్, ఎస్బీఐలో ఇన్సూరెన్స్?లు చేయించాడు. ఆపై జులై 7న పొలం దగ్గర పని ఉందని ఎలక్ట్రీషియన్ వస్తారని, ట్రాన్స్ ఫార్మర్ వేస్తారని ఆమెకు చెప్పాడు. దానికి ఆమె సంతకం కావాలని తనను పొలానికి తీసుకెళ్లాడు. ఆమెను ఓ చోటులో ఉండమని అల్లుడు వెళ్లాడు. కాసేపటికి ఓ కారు ఆమెను ఢీకొట్టింది. దీంతో ఆమె మరణించింది. తర్వాత ఆమె అల్లుడు తిరిగి వచ్చాక ఆమెను చూశాడు. 100కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు.

కాగా సీసీ కెమెరాల ఆధారంగా ఆమెను థార్ వాహనం ఢీకొన్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ కారు విషయం ఆరా తీయగా దానిని ఓ వ్యక్తి అద్దెకు తీసుకుని వాహనం నడిపినట్టు తెలిసింది. కాగా ఆ అద్దెకు తీసుకున్న వ్యక్తి పథకం వేసిన అల్లుడికి సోదరుడు కావడంతో అనుమానం వచ్చింది. ఆపై ఆరా తీయగా అన్నదమ్ములు ఇద్దరూ కలిసి ఆమెను పథకం ప్రకారం




హత్య చేసినట్టు పోలీసుల ఇన్వెస్టిగేషన్‌లో తేలింది. ఈ దృశ్యాన్ని రోడ్డు ప్రమాదంగా చూపితే ఆమె పేరున ఉన్న రూ. 55 లక్షల ఇన్సూరెన్స్ వస్తుందని, అదనంగా రూ. 5 లక్షల రైతు బీమా వస్తుందని వెంకటేష్ ఇలా ప్లాన్ వేశాడు. అయితే పోలీసులు ఈ కేసును ఛేదించడంతో తప్పుచేసింది తామేనని ఒప్పుకున్నారు. వెంకటేష్ గతంలో ఫౌల్ట్రీ ఫామ్‌తో మరికొన్ని వ్యాపారాలు చేసి దెబ్బతిన్నారు. వాటినుంచి కోలుకునేందుకు ఈ పథకం వేసి అత్తను హత్య చేశానని నిందితుడు అంగీకరించాడు. దృశ్యం 2 సినిమా చూసి ఎవిడెన్స్ దొరక్కుండా హత్య చేయించినట్లు ఒప్పుకున్నాడని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ వివరించారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

# 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ...



◆ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు, భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పాలనలో జవాబుదారీతనం, పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.





# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు...

◆ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా, డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు. రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు, వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని, నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు. రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అటవీ, సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.


# రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి...


◆ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు, శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# పచ్చదనం పరిశుభ్రతపై ప్రజలకు ఉద్యాన విద్యార్థుల అవగాహన

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండల పరిధిలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాల, మోజర్ల వారు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం (యూనిట్ 2) లో రెండవ రోజులో భాగంగా శనివారం ఉద్యాన కళాశాల విద్యార్థులు వీధులను ఊడ్చి శుభ్రం చేశారు. అలాగే రోడ్లపై పెరిగిన వయ్యారిభామ మొక్కలను కూడా తొలగించారు మరియు గ్రామస్థులకు పచ్చదనం పరిశుభ్రత, స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం మాజీ సర్పంచ్ గట్టు మన్నెం మరియు జైపాల్ రెడ్డి వాళ్ళ పెరట్లో కిచెన్ గార్డెన్ కూరగాయల విత్తనాల ప్రదర్శన చేసి అవగాహన కల్పించడం జరిగింది. దానితోపాటుగా గ్రామంలోని పది మంది రైతులకు కిచెన్ గార్డెన్ విత్తనాల కిట్ లు



ఉచితంగా ఇచ్చారు. యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. భాస్కర్ వయ్యారి భామ మొక్కలను సామూహికంగా పూత దశకు రాకముందే తొలగించినట్లయితే వాటి నుండి వచ్చే సమస్యలను అరికట్టవచ్చు మరియు ప్రతి ఇంట్లో మన కుటుంబానికి సరిపోయే నాణ్యమైన కూరగాయలు సాగు చేసుకోని ఖర్చును తగ్గించి ఆరోగ్యాన్ని పెంచుకోవాలని అని గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో 26 మంది ఉద్యాన విద్యార్థులు, మాజీ సర్పంచ్ మన్యం, జైపాల్ రెడ్డి, గట్టు కృష్ణయ్య, గట్టు రాజు, జె. మన్నెం, ఎ.రాములు, పెద్ద సత్యా రెడ్డి, గొల్ల రాములు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎవరికి చెప్పొద్దంటూ రూ.18.50 లక్షల టోకరా

(మొదటి పేజీ తరువాయి)



ఆ తర్వాత కాసేపటికి వీడియో కాల్ చేసి పోలీస్ స్టేషన్లో ఉన్నట్లు చూపించారు. ఇక సైబర్ నేరగాళ్ళ మాటలు, వీడియో కాల్ కు కన్నయ్య మోసపోయాడు. వాళ్ళు చెప్పే అంశాలన్నీ నిజమే అని నమ్మాడు. ఇంతలోనే సైబర్ నేరగాళ్ళు ఆధార్ కార్డును రెగ్యులర్ చేసుకోవాలని బలవంత పెట్టారు. దీంతో వారిని గుడ్డిగా నమ్మి ఏకంగా రూ.18 లక్షల 50 వేల రూపాయలను సమర్పించుకున్నాడు కన్నయ్య. మొదట మహబూబ్ నగర్ లో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు వెళ్ళి తన అకౌంట్ ద్వారా రూ.6లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్ళు ఇచ్చిన అకౌంట్ నెంబర్ కు ద్వారా పంపాడు కన్నయ్య. అదేవిధంగా రెండవసారి మరో రూ.10 లక్షలు పంపాడు. ఆ తర్వాత మరోసారి మొత్తం అమౌంట్ వెనక్కి పంపిస్తాం మరో రూ.2.50లక్షల రూపాయలు పంపాలని కన్నయ్య ను నమ్మించారు. ఈ సారి తన భార్య అకౌంట్ నుంచి మరో 2 లక్షల 50 వేల రూపాయలు పంపాడు. 20 రోజులు గడిచిన సైబర్ నేరగాళ్ళ నుంచి ఎలాంటి స్పందన లేదు. విషయం సమీప బంధువులకు చెప్పడంతో వెంటనే చిన్నచింతకుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు. అపరిచితుల వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే అకౌంట్ కు సంబంధించిన వివరాలు చెప్పవద్దని చిన్నచింతకుంట ఎస్సై రామ్ లాల్ నాయక్ ప్రజలకు సూచించారు. అనేక రకాలుగా అవగాహన కల్పిస్తున్న కొంతమంది ఇంకా మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



# కల్తీ కల్లు బాధితులకు డయాలసిస్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన కుమారులు రవితేజ గౌడ్, సాయితేజ గౌడ్‌ను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు. కూన సత్యం గౌడ్ అరెస్ట్ తో నిందితుల సంఖ్య ఐదుకు చేరింది. అలాగే ఈ ఘటనలో బాల్‌నగర్ ఎక్సైజ్ సీఐపై వేణుకుమార్‌పై వేటు పడిరది. కల్తీ దందాపై చర్యలు తీసుకోని కారణంగా ఎక్సైజ్ సీఐను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అంతే కాకుండా మరికొంత మందిపై విచారణకు ఎక్సైజ్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. కల్తీ కల్లు ఘటనపై కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లలో మూడు కేసులు, బాలానగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో ఆరు కేసులు నమోదు అయ్యాయి.



# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామానికి చెందిన యుగేందర్ రెడ్డి గత వారం రోజుల క్రితం తమిళనాడు రాష్ట్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ క్రమంలో శనివారం గ్రామంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మృతుడు యుగేందర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మృతుడి తండ్రి రాంరెడ్డి తో అడిగి తెలుసుకున్నారు. మృతుడు యుగంధర్ కి కుటుంబానికి సంబంధించి సహాయ, సహకారాలు అందించేందుకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే వారి కుటుంబానికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రాచూరి రాజశేఖర్ శెట్టి, శేఖర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చెట్లను నాటితేనే భవిష్యత్ తరాలకు మనుగడ

**మేయర్ పునకొల్లు నీరజ**

**మధురానగర్ లో ఘనంగా వనమహోత్సవం**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ మధురానగర్ కాలనీ రోడ్ నెంబర్ 16లో శనివారం నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఖమ్మం. మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునకొల్లు నీరజ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి ఉత్సహంగా మొక్కలు నాటారు. నాటిన ప్రతీ మొక్క పెరిగి పెద్దదయ్యే వరకూ పిల్లల పెంపకం మాదిరిగా బాధ్యత తీసుకోవాలని ఆమె సూచించారు. మొక్కల పెంపకం ఒక ఉద్యమం లా ముందుకు తీసుకెళితే తప్ప భవిష్యత్ తరాలకు మనుగడ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు కూరాకుల వలరాజు, కమర్తపు మురళి, ఖమ్మం కార్పొరేషన్ ఫారెస్ట్ అధికారి బెల్లం రాధిక, సీనియర్ జర్నలిస్ట్ షాడో న్యూస్ మీడియా అధినేత నాగేందర్ అడపాల, కాంగ్రెస్ ఓబిసి సెల్ జిల్లా కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, మధురానగర్ కాలనీ వాసులు అజీజ్, జమలయ్య, కృష్ణయ్య, ఖాదర్, కోటేశ్వవరి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు,

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



## భూపాల్‌పల్లి అడిషనల్ ఎస్పీ నరేష్‌కు ఉత్కృష్ట సేవా పథకం సన్మానం

**భూపాల్‌పల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

భూపాల్‌పల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్‌కు అతి ఉత్కృష్ట సేవా పథకం లభించిన సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల జిల్లా నాయకులు లావుడియా రాజు నాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర వెంకట్ నాయక్, ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర కార్యదర్శి బానోతు భాస్కర్ నాయక్, సేవాలాల్ సేన విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు సంతోష్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. నరేష్ కుమార్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారు, ఆయన సేవా నిష్ఠ, ప్రామాణికత ప్రజలలో విశ్వాసాన్ని కలిగించిందని అభిప్రాయపడ్డారు.

# విద్యార్థుల సమస్యలపై సేవాలాల్ సేన ఆగ్రహం

◆ సీఎం దిష్టిబొమ్మ దహనం

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యంగా తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తూ సేవాలాల్ సేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు న్యాయం చేయని ప్రభుత్వానికి గట్టిగా హెచ్చరికిస్తూ, హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ గేటు వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.





ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కునుసోతు మురళి నాయక్, విద్యార్థి సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాంకుడోత్ అశోక్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని విమర్శించారు. రెండు సంవత్సరాలైనా ఇప్పటికీ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేని పరిస్థితి తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.8000 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది విద్యార్థుల ఆశలు తుళ్లకెట్టుకు గురవుతున్నాయని, కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడుతోందని మురళి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది విద్యపై యుద్ధం లాంటిదేనని మండిపడ్డారు.


సేవాలాల్ సేన నాయకులు ఇచ్చిన హెచ్చరిక ప్రకారం, నెలరోజుల్లోపు స్కాలర్షిప్ జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే హనుమకొండ డీఈఓ, డీఐఈఓ కార్యాలయాలపై ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. తదుపరి దశలో గాంధీ భవన్ ముట్టడే లక్ష్యంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వరంగల్ జిల్లా కన్వీనర్ ఇస్లావత్ మోహన్ నాయక్, విద్యార్థి సేన నాయకులు బానోతు సుమన్ నాయక్, ఇస్లావత్ వీరన్న నాయక్, ఇస్లావత్ రాహుల్ నాయక్, ఇస్లావత్ తిరుపతి నాయక్, మూడవత్ ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించేందుకు నేతల రాక

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు:**

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన నేపథ్యంలో, పలువురు ప్రజాప్రతినిధులు హైదరాబాద్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కూడా పల్లా రాజేశ్వర్ రెడ్డిని కలుసుకుని పరామర్శించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.





## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎలిగేడు సహాయక ఇంజనీరు

**పెద్దపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దపల్లి జిల్లా పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న ఎలిగేడు మండల సహాయక ఇంజనీరు పి. జగదీష్ బాబు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు దొరికిపోయారు.



ఫిర్యాదుదారుడు పూర్తి చేసిన సీసీ రోడ్డుపనిని కొలతల పుస్తకంలో నమోదు చేసి, తదుపరి ప్రక్రియ కోసం పెద్దపల్లి సబ్‌డివిజన్ ఉప కార్య నిర్వహణ ఇంజనీర్‌కి పంపించేందుకు ఆయన ఫిర్యాదుదారుడిని రూ.1,00,000 లంచం డిమాండ్ చేసినట్టు సమాచారం. చివరకు రూ.90,000 తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు అతన్ని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

జగదీష్ బాబు ప్రస్తుతం కాల్వశ్రీరాంపూర్ మరియు ఓదెల మండలాలకు కూడా ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తున్నారు.ప్రజల ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం కోరినపక్షంలో, **తెలంగాణ అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు ఎమ్మెల్సీ కవిత కు ఎక్కడిది...?

తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన సాగిస్తున్న నేపథ్యం. బిసి కులగణన, స్థానిక ఎన్నికల్లో బిసి లకు 42శాతం రిజర్వేషన్ల అమలు కోసం ఇటీవల సీఎం రేవంత్ మంత్రివర్గం ఆమోదించిన విషయం విధితమే. కాగా బిసి ఉద్యమాన్ని హైజాక్ చేయాలని చూస్తున్న అగ్రకులానికి చెందిన ఎం.ఎల్.సి. కల్వకుంట్ల కవిత గారు బిసి ల గురించి కాని, బిసి ఉద్యమాల గురించి కానీ మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది...? అని తెలంగాణ రాష్ట్రంలోని బహుజన సమాజం, బిసి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1969 నుండి దశాబ్దాల కాలం పాటు జరిగిన ఉద్యమాల్లో కవులు, కళాకారులు, విద్యార్థి మేదావులు తెలంగాణ ఉద్యమకారులు తమ ప్రాణాలు ఫనంగా పెట్టి పోరాటాలు చేస్తే అందులో అమరులైంది బహుజనులే అధికం కాగా అలాంటి తెలంగాణ ఉద్యమాన్నే హైజాక్ చేసి తన ఖాతాలో వేసుకున్న కే.సి.ఆర్ నాడు తెలంగాణ ఉద్యమాన్ని హైజాక్ చేశారనే అపవాదంవుంది. నీళ్లు, నిధులు,నియామకాలు, సహజవనరులందరికి దక్కాలని చేసిన ఉద్యమాన్ని కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాడు తెలంగాణ వాదాన్ని వాడుకొని సి.యం ఐతే... కల్వకుంట్ల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న కవిత గారు. తెలంగాణ మహిళలు దశాబ్దాలుగా ఆడుకుంటున్న బహుజన బతుకమ్మను నాడు మీరు జాగృతి పేరుతో బతుకమ్మ పండుగను హైజాక్ చేసి రాజకీయాల్లోకి వచ్చి ఎం.పి, ఎం.ఎల్.సి పదవులను కొట్టేసిందన్న విషయం నగ్నసత్యం. సామాజిక తెలంగాణ కోసం కొలువుల కోసం కొట్లాడిన బహుజన ఉద్యమకారులు 12 వందల మంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే చివరికి నాడు అధికారంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం యు.పి.ఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ప్రతేక రాష్ట్రాన్ని ఇచ్చింది. త్యాగాలు ఒకరివి, బోగాలు మరోకరివి అన్నట్లు. తెలంగాణ కోసం కొట్లాడిన విద్యార్థులు



వందల కేసులను వేసుకొని నేడు నిరుద్యోగులు గానే మిగిలారు. కాని కల్వకుంట్ల కుటుంబంలో ఆరుగురికి రాజకీయ కొలువులు దక్కాయి. మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని ప్రాజెక్టుల కమీషన్లతో లక్షలకోట్లు దోచుకొని మిగులు బడ్జెట్ తో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని 8 లక్షలకోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చింది మీ కుటుంబమే కదా కవితక్కా

మహిళా లోకానికే మచ్చ తెచ్చే విధంగా మీ నాన్న కేసీఆర్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని లిక్కరు దందా నడిపి లక్షలకోట్లు సంపాదించి జైలుకు కూడ వెళ్లావు. లిక్కరు ఆరోపణలు ఎదుర్కొంటున్న మీరు తెలంగాణ ప్రజల్ని పక్క దోవ పట్టించడానికే మల్లి జాగృతి పేరుతో బిసి వాదాన్ని ఎత్తుకొని బిసి ఉదమాన్ని హైజాక్ చేస్తున్నావన్నది బిసి సమాజం, సంఘాలు, బిసి మేధావులు నిశితంగా పరిశీలిస్తున్నారు. మీ బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో బిసి లకు ఒరుగబెట్టింది ఏమిటని బిసి సమాజం ప్రశ్నిస్తుంది. మీ పాలనలో దళితున్ని సి.యం. చేస్తామన్నారు చేశారా..? బిసి లకు సగం మంత్రి పదవులు ఇస్తామన్నారు. ఇచ్చారా...? ఇచ్చిన నలుగురిలో ఈటలను తప్పించారు. వాస్తవం కాదా..? కార్పోరేషన్ల పదవుల్లో ఎంత మంది బిసి లు ఉన్నారో...

చెప్పగలరా..? చివరికి స్థానిక ఎన్నికల్లో గతంలో 34 శాతం ఉన్న రిజర్వేషన్లు మీ పాలనలో కేవలం 23% ఇచ్చారు నాడు బిసి లు మీకు గుర్తుకు రాలేదా...? మీ పాలనలో బిసి కులగణన గుర్తుకు రాలేదా... ఎస్సి వర్గీకరణ కానరాలేదా... తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో బిసి లకు కేటాయించింది ఎంత మీకు నాడు తెలియదా..? ఇవన్నీ విస్మరిస్తేనే కదా... 2023 లో తెలంగాణ ప్రజలు మిమ్మల్ని గద్దెదించారు. నాడు అధికారంలో వున్నప్పుడు మెజారీటి ఓటర్లు ఉన్న కేవలం నాలుగు కులాలకు మాత్రమే గుర్తించి రాజకీయ పదవులు ఇవ్వకుండా, గొర్లు, గేదెలు,

చేపలు, చేనేత మగ్గాలు అని నమ్మించింది వాస్తవం అనేది ఆయా కులాలకు తెలుసు. మెజారిటీ బిసి,ఎస్సి, మైనారిటీ కులాలను విస్మరించడం వల్లనే అధికారాన్ని కోల్పోయారు. ఇది జగమెరిగిన సత్యం. పదేండ్ల మీ నియంతపాలనకు చరమగీతం పాడిన ప్రజల్ని మల్లి మీ వైపు తిప్పుకోవడానికి కుయుక్తులు పన్ని నేడు తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న రేవంత్ ప్రభుత్వం చేస్తున్న పలు ప్రజా సంక్షేమ పథకాలు, ప్రజాపాలనను మెచ్చుకోక పోగా తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించడానికి మల్లి మీకు అధికారం దక్కాలనే రాజకీయ దురుద్దేశంతోనే, రేవంత్ సర్కార్ చేపట్టిన బిసి, కులగణన,ఎస్సి వర్గీకరణ లాంటివి చారిత్రాత్మకం అని భావిస్తున్న బిసి,ఎస్సి సంఘాలను, పక్కదోవ పట్టించడానికే మీ కుటుంబ రాజకీయ ఉనికి కోసం బిసి ఉద్యమాన్ని హైజాక్ చేయాలని చూస్తే బహుజన సంఘాలు చూస్తూ ఊరుకోవు కవిత గారు. దశాబ్దాలుగా ఏ పార్టీ అధికారంలో ఉన్నా అనగారిన వర్గాల హక్కుల కోసం దశాబ్దాలుగా పోరాటం చేసే బిసి సంఘాలు, మేధావులు, విద్యార్థులు,కవులు, కళాకారులు, ఉన్నారని గుర్తుపెట్టుకోగలరు మీరు ఇప్పటికైనా బిసి వాదాన్ని, ఉద్యమాన్ని హైజాక్ చేయడం మానుకోవాలని బిసి సంఘాలు హితువు పలుకుతున్నాయి కవితక్కా.




వ్యాస కర్త
**సోమిడి అంజన్ రావు**
బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు,
వరంగల్ జిల్లా
సీనియర్ కాంగ్రెస్ నాయకులు

# బీదలు ఓ వైపు, బిలియనీర్లు మరోవైపు

దేశ సంపద వికేంద్రీకరణ జరగకుండా కేంద్రీకృతం కావటంతో పేదల, ధనికుల వ్యత్యాసం తీవ్రంగా పెరుగుతూ ఉంది. కొద్ది మంది కోటీశ్వరుల వద్ద సంపద, కొద్ది మంది భూకామందుల వద్ద సాగు భూములు ఉండటంతో, సంపదలు సృష్టించే అత్యధిక మంది గ్రామీణ పేదలు, కార్మికులు , శ్రామికులు సంపదకు దూరంగా ఉన్నారు. పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న బడా పెట్టుబడిదారుల, బడా భూస్వాముల అనుకూల విధానాలే అందుకు కారణంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా పేదల సంఖ్య విషయంపై వేర్వేరుగా అనేక నివేదికలు, అంచనాలు ఉన్నాయి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం 80 కోట్ల, 80 లక్షల మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం 101 కోట్ల మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. ఈ 101 కోట్ల పేదల్లో సగం మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు కాగా, 13.5 శాతం మంది పిల్లలు 18 ఏళ్ల పైబడిన వారు ఉన్నారు. సగం మంది పేదలు పోషకాహార లోపంతో జీవిస్తున్నారు. 83.7% మంది పేదలు గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్నారని ఐక్య రాజ్య సమితి నివేదిక పేర్కొంది. మొత్తం గ్రామీణ జనాభాలో 28% మంది తీవ్ర పేదరికంలో ఉన్నారు. అనేక దేశాల్లో పేదలు ఎక్కువగానే ఉన్నారు. ఇండోనేషియాలో 4 కోట్ల, 70 లక్షల పేదరికంలో ఉన్నారు. ఆ దేశ జనాభాలో ఇది 18% కాగా, అత్యధిక పేదలు ఉన్న దేశాల్లో 5వ స్థానంలో ఉంది. పాకిస్తాన్‌లో 5 కోట్ల, 90 మంది ప్రజలు పేదరికంలో ఉండి, ఆ దేశ జనాభాలో 29% గా ఉన్నారు. అధిక పేదలు ఉన్న దేశాల్లో 4వ స్థానంలో ఉంది. ఆఫ్రికా దేశం నైజీరియాలో 8 కోట్ల, 60 లక్షల మందితో, పేదరికపరంగా 3వ స్థానంలో ఉంది. పేదలు, పేదరికంలో ఉన్న దేశాలు సబ్ సహారా ఆఫ్రికా, దక్షిణాసియాలో ఉన్నాయి.

చైనాలో పేదరికం నేడు తక్కువగా ఉంది. 2020లో 5 కోట్ల, 60 లక్షల మంది ఆ దేశ పేదరిక రేటుకు దిగువన ఉన్నారు. దేశ జనాభాలో 1.7 శాతంగా ఉంది. 2025 లో ప్రపంచ బ్యాంకు లెక్కల ప్రకారం పేదరికం 0.7%గా ఉంది. ప్రస్తుతం పేదల సంఖ్య ఎంత అనేది అందుబాటులో లేదు. చైనాలో కూడా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయ వ్యత్యాసాలు ఉన్నాయి. అమెరికాలో కూడా 2022 సంవత్సరంలో 12.4% పేదల లెక్క బయటపడిరది. ఇంకా ఇతర పెట్టుబడిదారీ దేశాల్లోనూ పేదలు గణనీయంగానే ఉన్నారు. భారతదేశంలో 201112 సంవత్సరంలో పేదరికం 27.1% (34.4 కోట్లు)గా ఉంటే, 2022 23 నాటికి 5.3% (7.5 కోట్లకు) తగ్గిందని మోడీ ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. పేదరికం శాతం తగ్గినా, దేశ ప్రజల్లో 22% మంది పేదరికంలో జీవిస్తున్నారు. ప్రపంచ బ్యాంక్ తాజా నివేదిక ప్రకారం దేశంలో 35 కోట్ల మంది కనీస అవసరాలు తీర్చుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారు. మోడీ ప్రభుత్వం చెప్పినట్లుగా పేదరికం తగ్గితే 80 కోట్ల మందికి రేషన్ బియ్యం సప్లయ్ చేయటం ఎందుకు? భారతదేశంలో పేదరిక అంచనాపై అనేక మంది భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. దేశంలో దారిద్ర్యరేఖను అంచనా



వేయటం, పేదరిక గురించి అనేక కమిటీలు చేసిన నిర్ధారణలు కూడా హాస్యాస్పదంగాను, పేదరికాన్ని అపహాస్యం చేసేవిగా ఉన్నాయి. అమెరికాలో నలుగురు కుటుంబానికి రోజుకి 63 డాలర్ల కన్నా తక్కువ ఆదాయం ఉంటే పేదలుగా పరిగణిస్తారు. భారతదేశంలో అర డాలర్ కన్నా ఎక్కువ సంపాదించే వారిని పేదలుగా గుర్తించటంలేదు. ప్రపంచ బ్యాంక్ మాత్రం భారత్‌లో 2.3 డాలర్ల కన్నా తక్కువ ఆదాయం ఉన్న వారిని పేదలుగా గుర్తించింది. భారతదేశంలో క్షేత్రస్థాయిలో పేదరికాన్ని అధ్యయనం చేస్తే కేంద్ర ప్రభుత్వం, ప్రపంచ బ్యాంక్, ఐక్య రాజ్య సమితి చెప్పిన లెక్కలన్నీ తలకిందులు అవుతాయి. ప్రపంచ దేశాల్లో పేదరికం పెరుగుతూ ఉంటే, మరో వైపు బిలియనీర్లు పెరుగుతూ వస్తున్నారు. 2025 నాటికి ప్రపంచ బిలియనీర్ల సంఖ్య 3,030 చేరుకుంది. వారి మొత్తం సంపద 12 లక్షల కోట్ల అమెరికా డాలర్లుగా అంచనాగా ఉంది. ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలెన్ మస్క్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతని నికర ఆస్తి 377 బిలియన్ (30 లక్షల, 60 వేల కోట్ల రూపాయలు) డాలర్లు. అతని తర్వాత మార్క్ జుకర్ బర్గ్ ఆస్తి 235 బిలియన్ డాలర్లు, జెఫ్ బెజోస్ 227 బిలియన్ డాలర్లతో మూడవ స్థానంలో ఉన్నాడు. వీరు గాక లారీ ఎల్లిసన్ 194 బిలియన్ డాలర్లు, బిల్ గేట్స్ 176 బిలియన్ డాలర్లు, స్టీవ్ బాల్మెర్ 160 బిలియన్ డాలర్లతో ఉన్నారు. భారతదేశంలో 2024లో 191 మంది బిలియనీర్లు ఉంటే, 2025లో వీరి సంఖ్య 284కు చేరింది. బిలియనీర్లలో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. 2015 నుండి భారతదేశంలో బిలియనీర్ల అదనంగా 123 మంది పెరిగారు.ముఖేష్ అంబానీ 8 లక్షల, 60 వేల (8.6 ట్రిలియన్ రూపాయలు. ఒక ట్రిలియన్ లక్ష కోట్లు) కోట్ల రూపాయలతో ప్రథమ స్థానంలో ఉంటే, ఆ తర్వాత గౌతమ్ అదానీ 8 లక్షల, 40 (8.4 ట్రిలియన్ల రూపాయలు) వేల కోట్ల రూపాయలతో రెండవ స్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత రోష్ని నాడర్ (హెచ్‌సిఎల్ టెక్నాలజీ) 3.5 లక్షల కోట్లు, దిలీప్ షాంఘ్వి (సన్ ఫార్మా) 2.5 లక్షల కోట్లు, అజీమ్ ప్రేమ్ జీ (విప్రో) 2.2 లక్షల కోట్లు, కుమార్ మంగళం బిర్లా (ఆదిత్య బిర్లా గ్రూప్) రెండు లక్షల కోట్లు, సైరస్ పూనివల్లా (సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా) 2 లక్షల కోట్ల రూపాయలు, సిరాజ్ (బజాజ్ ఆటో) 1.6 లక్షల కోట్లు, రాధా కిషన్ దమానీ (అవెన్యూ సూపర్ మార్ట్) 4.4 లక్షల కోట్ల రూపాయల సంపద కలిగి ఉన్నారు.

భారత బిలియనీర్ల సగటు వార్షిక సంపద 34,514 కోట్లు. దేశంలో వెయ్యి కోట్లు సంపద కలిగి ఉన్న వారి సంఖ్య 1,539 మంది ఉంటే, అందులో 5 వేల కోట్ల సంపద కలిగిన వారు 534 మంది ఉన్నారు. నల్లధనాన్ని పరిగణనలోకి తీసుకుంటే వీరి సంఖ్య ఇంకా ఎక్కువగా ఉంటుంది. ఒక నివేదిక ప్రకారం భారతదేశంలోని 1% సంపన్నులు దేశసంపదలో 58% కలిగి ఉంటే, దేశంలోని 67 కోట్ల పేదల వద్ద ఒక శాతం సంపద మాత్రమే ఉంది. 13.8% ఉన్న ధనిక రైతుల వద్ద సాగుభూమి 46% ఉంటే, 84%గా ఉన్న చిన్న, సన్నకారు రైతుల వద్ద 47.3% భూమి ఉంది. దేశంలో కేవలం 4.9% భూకామందుల వద్ద 32% భూమి ఉంది. దేశంలోని ఒక పెద్ద భూ కామందు ఒక్క సన్నకారు రైతు కన్నా 45 రెట్లు భూమి కలిగి ఉన్నాడు. ప్రపంచంలో, భారతదేశంలో బడా పారిశ్రామిక వేత్తల, సంపన్నుల, భూకామందుల వద్ద దేశాల సంపద, సాగు భూములు కేంద్రీకృతమై ఉంది. దాని ఫలితమే అనేక దేశాల్లో అత్యధిక ప్రజలు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్నారు. గ్రామీణ ఉపాధి, ఉద్యోగ కల్పన , శ్రమకు తగ్గ వేతనం లభించినప్పుడే పేదరికం తొలుగుతుంది. అందుకు సమగ్ర భూసంస్కరణలతో పేదలకు భూపంపిణీ జరగాలి. పరిశ్రమల్లో కార్మికులకు భాగస్వామ్యం ఉండాలి. బడా కోటీశ్వరుల సంపద ప్రజల పరం కావాలి. ఇవి సాధించుకోవటానికి భారతదేశ గ్రామీణ పేదలు, కార్మికులు, నిరుద్యోగులు, యువజనులు దోపిడీ వర్గాల పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించాలి. మిగతా ప్రపంచ దేశాల్లో కూడా ఆ విధంగానే ఉద్యమించాలి.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
ఆదివారం-13- జూలై 2025
వరంగల్





# డీమార్ట్‌లో తెగ షాపింగ్ చేస్తున్నారా?

డీ మార్ట్‌లో డిస్కౌంట్లు ఎక్కువగా ఉన్నాయని తెగ షాపింగ్ చేస్తున్నారా.? అయితే కొంచెం ఆగండి. ఈ వార్త చదివేయండి. ఈ ఒక్క పని చేస్తే.. డిస్కౌంట్లు కంటే ఎక్కువగా డబ్బు ఆదా చేయవచ్చు. డీమార్ట్.. బట్టలు, పండ్లు, నిత్యావసర వస్తువులు.. ఇలా దొరకని వస్తువు అంటూ ఏది ఉండదు. డిస్కౌంట్లు, 1o1 ఆఫర్లు లాంటివి పెట్టి కస్టమర్లను ఆకర్షిస్తుంది. ప్రతీ వారం నార్మల్‌గా ఇంటి షాపింగ్ చేయడం వరకు ఓకే.. ఆఫర్లు పెట్టారు కదా అని తెగ షాపింగ్ చేస్తుంటే.. ఓసారి ఇది చూడండి. డీమార్ట్‌లో ఆఫర్లు ఉన్నాయ్ కదా అని.. ఎగబడి కొనే బదులు.. డీమార్ట్ షేర్స్‌ను మీరు కొంటే..డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. అదెలా అని అనుకుంటున్నారా.. ప్రస్తుతం డీమార్ట్(అవెన్యూ సూపర్‌మార్ట్స్ లిమిటెడ్) షేర్ రూ. 4070.20గా ఉంది. గత వారం రోజుల్లో అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితలు కారణంగా ఈ షేర్ ధర డ్రాప్ అవుతోంది. సుమారు రూ. 213.90 మేరకు తగ్గింది. మీరు ఈ షేర్‌లో ఇన్వెస్ట్ చేస్తే.. కేవలం ఆరు నెలలలోనే డబ్బులు డబుల్ అవ్వడం ఖాయం. ప్రస్తుతం షేర్ వాల్యూ డౌన్‌సైడ్ ఉన్నప్పటికీ.. కచ్చితంగా వచ్చే ఆరు నెలలలో ఇది మళ్లీ పెద్ద బుల్ రన్ ఇవ్వడం ఖాయం. అలాగే క్యూ౩న ఫలితాలు వచ్చాక.. షేర్ కచ్చితంగా దూసుకుపోతుందని అనలిస్టులు అభిప్రాయపడుతున్నారు. ఈ షేర్ 52 వీక్ హై నుంచి ప్రస్తుతం డౌన్ ట్రెండ్‌లో ట్రేడ్ అవుతోంది. కానీ మరో ఆరు నెల్లోనే సరికొత్త 52 వీక్ హై టచ్ అవ్వడం ఖాయం అని చెబుతున్నారు. డీమార్ట్ గత 52 వీక్ హై 5484.85గా ఉంది.

# ఈ రైతులకు షాకివ్వనున్న కేంద్రం.. ఇక వీరికి పీఎం కిసాన్ స్కీమ్ రాదు




మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు. అదే రోజున ఆయన ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 20వ విడతను విడుదల చేసే అవకాశం ఉంది.ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ( పిఎం కిసాన్ సమ్మాన్ నిధి) లబ్ధిదారులు 20వ విడత కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇది అతి త్వరలో రైతుల ఖాతాలకు బదిలీ అవుతుంది. కానీ ఈ విడత డబ్బును పొందడానికి, రైతులు కొన్ని ముఖ్యమైన పనులను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద, అర్హత కలిగిన రైతులకు ప్రతి సంవత్సరం రూ.6,000 సహాయం అందుతుంది. ఈ మొత్తాన్ని డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మూడు సమాన వాయిదాలలో నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేరుతుంది. ప్రభుత్వం సోషల్ మీడియాలో 'రైతుల భవిష్యత్తు సురక్షితంగా ఉంది. భారతదేశ వ్యవసాయం సంపన్నంగా ఉంది. ప్రధానమంత్రి కిసాన్ 20వ విడతను పొందడానికి ఈరోజే కొన్ని ముఖ్యమైన పనులను పూర్తి చేయండి' అని పేర్కొంది. ఈ పథకం ప్రయోజనాలను పొందడానికి పిఎం కిసాన్ పోర్టల్ లేదా సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఎలక్ట్రానిక్ కెవైసి చేయించుకోవడం అవసరం. ఆధార్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయండి: మీ ఆధార్ నంబర్‌ను మీ యాక్టివ్ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయాలి. అది లింక్ చేయకపోతే, డబ్బు బదిలీ కాదు. బ్యాంక్ ఖాతా వివరాలను తనిఖీ చేయండి: బ్యాంక్ ఖాతా నంబర్, ఐఎఫ్ఎస్‌సి కోడ్ వంటి వివరాలను ఒకటికి రెండుసార్లు తనిఖీ చేయండి. తప్పుడు సమాచారం లావాదేవీ విఫలం కావడానికి కారణం కావచ్చు. భూమి రికార్డులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించండి: మీ భూమి రికార్డులలో ఏదైనా లోపం ఉంటే లేదా పత్రాలు అసంపూర్ణంగా ఉంటే, వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి సరిదిద్దుకోండి, లేకుంటే అర్హత రద్దు కావచ్చు. లబ్ధిదారుని స్థితిని తనిఖీ చేయండి: షషష.జూఎసఱం౩అ.స్త్రశీఙ.ఱఅ ని సందర్శించడం ద్వారా మీరు మీ అర్హత స్థితి, మునుపటి వాయిదాల గురించి సమాచారం, దరఖాస్తు స్థితిని తనిఖీ చేయవచ్చు. మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి: మీ మొబైల్ నంబర్ పాతదైతే మీకు ఒపిటి, ఇతర హెచ్చరికలు రావు. అందుకే మీ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయండి. మీడియా నివేదికల ప్రకారం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జూలై 20న బీహార్‌లోని మోతీహరిని సందర్శించవచ్చు.




# ఆన్‌లైన్‌లో ఓటర్ ఐడీ కార్డును ఎలా డౌన్‌లోడ్ చేయాలి?

ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ`ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకున్నా ఇంకా డౌన్‌లోడ్ చేసుకోలేదా? ఓటరు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడం, డౌన్‌లోడ్ చేసుకోవడం ఒకటే ప్రక్రియ. దీని కోసం మీరు సైబర్ కేఫ్‌కి, మీ సేవా, ఆన్‌లైన్ సెంటర్లకు వెళ్లాల్సిన అవసరం లేదు. ఓటరు కార్డు లేకపోవడంతో చాలాసార్లు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మీకు ఓటర్ ఐడి లేకపోతే మీరు మీ ఓటు వేయలేరు. కానీ ఇప్పుడు మీరు చాలా సమస్యలను ఎదుర్కోవాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఎన్నికల సంఘం ప్రజలకు ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తోంది. మీకు కావాలంటే మీరు ఓటరు కార్డు ఇ`ఇపిఐసి (డిజిటల్ కాపీ) డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. డిజిటల్ ఓటర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకునే పూర్తి ప్రక్రియను తెలుసుకోండి. ఫోన్‌లో డౌన్‌లోడ్ చేయడమే కాకుండా, మీరు డిజిలాకర్‌లో మీ ఓటర్ ఐడిని కూడా అప్‌లోడ్ చేయవచ్చు. ఓటరు కార్డును డౌన్‌లోడ్ చేసుకోవడానికి ముందుగా భారత ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ www.pmkisan.gov.in కి వెళ్లండి . దీని కోసం ఖచ్చితంగా ఎన్‌విఎస్‌పి పోర్టల్‌లో ఖాతాను సృష్టించండి. ఇక్కడ అవసరమైన వివరాలను పూరించడం ద్వారా మీరు లాగిన్ చేయవచ్చు. ఇప్పుడు మీ ఎన్నికల ఫోటో గుర్తింపు కార్డ్ నంబర్‌ను నమోదు చేయండి. ఇది కాకుండా ఫారమ్ రిఫరెన్స్ నంబర్‌ను నమోదు చేసి, రాష్ట్రాన్ని ఎంచుకోండి.

# భారత్‌లో ఇటాలియన్ స్కూటర్లు.. ఫీచర్స్ మామూలుగా లేవుగా..



ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. ఇటాలియన్ ద్విచక్ర వాహన సంస్థ విఎస్ఎఫ్ (వెలోసిఫెరో) ఈ సంవత్సరం పండుగ సీజన్‌లో భారతదేశంలో తన కొత్త మాబ్‌స్టర్ స్కూటర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. విఎల్ఎఫ్ మాబ్‌స్టర్ భారతదేశంలో కంపెనీ రెండవ మోడల్ అవుతుంది. కంపెనీ గతంలో విఎల్ఎఫ్ టెన్నిస్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఇది స్పోర్టీ స్కూటర్ అవుతుంది. ఇందులో ఇన్‌బిల్ట్ డాష్‌క్యామ్ వంటి అనేక అధునాతన లక్షణాలు ఉంటాయి. భారతదేశంలో బ్రిక్స్టన్ మోటార్ సైకిళ్లను కూడా విక్రయించే మోటోహాస్ ద్వారా విఎల్ఎఫ్ భారతదేశానికి తీసుకువస్తోంది. విఎల్ఎఫ్ మోబ్‌స్టర్ పెట్రోల్‌తో నడిచే స్కూటర్, ప్రత్యేకంగా యువ కస్టమర్ల కోసం రూపొందించారు. దీనిని ప్రముఖ ఇటాలియన్ డిజైనర్ అలెశాండ్రో టార్టారిని రూపొందించారు. దీని లుక్ హై పెర్ఫార్మెన్స్ స్ట్రీట్ ఫైటర్ మోటార్‌సైకిళ్ల నుండి ప్రేరణ పొందింది. దీని డిజైన్ చాలా పదునైనది, ఆకర్షణీయమైనదిగా ఉండనుంది. దీని బాడీపై చాలా కట్‌లు, మడతలు ఉన్నాయి. ఈ స్కూటర్ రెండు రంగులలో వస్తుంది. వీటిలో ఎరుపు, బూడిద రంగు ఎంపికలు ఉంటాయి. ఈ స్కూటర్ హై టెన్సైల్ స్టీల్ ఫ్రేమ్‌పై నిర్మించింది కంపెనీ. హైడ్రాలిక్ సస్పెన్షన్‌ను కలిగి ఉంటుంది. రెండు చక్రాలలో బ్రేకింగ్ కోసం డిస్క్ బ్రేక్‌లు ఉంటాయి. ఇందులో అల్లాయ్ వీల్స్ ఉంటాయి. వీటిపై ప్రీమియం టైర్లు ఉంటాయి. అయితే కంపెనీ పెద్దగా సమాచారాన్ని పంచుకోలేదు. ఇందులో ఫ్రంట్ డాష్‌క్యామ్, లిక్విడ్ కూలింగ్, స్విచ్చబుల్ ఎబిఎస్ వంటి ఫీచర్లు ఉంటాయి. దీనితో, 5అంగుళాల విఎల్ఎఫ్ డిస్‌ప్లే అందుబాటులో ఉంటుంది. ఇది లిక్విడ్‌కూల్డ్‌గా ఉంటుందని, అంతర్జాతీయంగా ఈ స్కూటర్ 125 సిసి, 180 సిసి ఇంజిన్ ఎంపికలలో లభిస్తుంది. 125 సిసి ఇంజిన్ 11.8 బిహెచ్‌పి, 11.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఇస్తుంది. అయితే 180 సిసి ఇంజిన్ 17.7 బిహెచ్‌పి, 15.7 ఎన్‌ఎమ్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. 180 సిసి వెర్షన్ భారతదేశంలో లాంచ్ అవుతుందని నమ్ముతారు.




# దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధి

దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం ముందుకు వచ్చే కంపెనీలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించేందుకు రూ.1,345 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామి ఈ విషయం ప్రకటించారు. రాష్ట్రాలతో చర్చించిన తర్వాత ఈ ప్రతిపాదనను కేంద్ర క్యాబినెట్ ఆమోదానికి పెడతామని ఆయన చెప్పారు. అయితే రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీకి రెండు కంపెనీలను మాత్రమే ఎంపిక చేయనున్నట్టు కుమార స్వామి తెలిపారు. రేర్ ఎర్త్ ఖనిజాల ఉత్పత్తి, వాటిని శుద్ధి చేయడం, శుద్ధి చేసిన ఖనిజాల నుంచి తుది ఉత్పత్తులైన రేర్ ఎర్త్ మాగ్నెట్ల తయారీ వరకు అన్ని దశల్లోనూ కంపెనీలకు ప్రభుత్వం అండగా ఉంటుందని కేంద్ర మంత్రి చెప్పారు. ఇప్పటికే వినియోగించి పారేసిన రేర్ ఎర్త్ మాగ్నెట్లను కరిగించి ఆ భస్మంతో మాగ్నెట్లను తయారు చేసేలా కంపెనీలను ప్రోత్సహించడం తమ లక్ష్యమని ప్రభుత్వం ప్రకటించింది. ఆటోమొబైల్, కంప్యూటర్ చిప్స్, విండ్ టర్బైన్స్‌లో రేర్ ఎర్త్ మాగ్నెట్లు కీలకం. ప్రస్తుతం ఈ మాగ్నెట్ల ఉత్పత్తిలో చైనాదే హవా. ప్రపంచ ఉత్పత్తిలో 90 శాతం చైనాలోనే కేంద్రీకృతమైంది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి చైనా మన దేశానికి వీటి ఎగుమతులను నిలిపివేసింది. దీంతో దేశీయ ఆటోమొబైల్ కంపెనీలు ముఖ్యంగా విద్యుత్ వాహనాల కంపెనీలు వీటి సరఫరా కోసం అరిచి గగ్గోలు పెడుతున్నాయి. అయినా చైనా నుంచి ఉలుకూ పలుకు లేదు. ప్రత్యామ్నాయాలు చూద్దామన్నా పెద్దగా ఫలించడం లేదు. దీంతో సొంత కాళ్లపై నిలబడడం తప్ప వేరే మార్గం లేదని ప్రభుత్వం నిర్ణయానికి వచ్చింది. అందులో భాగంగానే దేశీయంగా రేర్ ఎర్త్ మాగ్నెట్ల ఉత్పత్తికి ముందుకు వచ్చే కంపెనీలను ప్రోత్సహించాలని నిర్ణయించింది. సరుకుల రవాణ రంగంలో విద్యుత్ బ్యాటరీలతో పనిచేసే ట్రక్కులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం పీఎం ఈడ్రైవ్ పథకం కింద రూ.500 కోట్లతో ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ పథకం కింద ఒక్కో ఎలక్ట్రిక్ ట్రక్కు కొనుగోలుపై రూ.9.6 లక్షల వరకు ప్రత్యేక డిస్కౌంట్ లభిస్తుందని కుమార స్వామి ప్రకటించారు. అయితే ఈ డిస్కౌంట్‌ను ట్రక్కు కొనుగోలుదారునికి కాకుండా వాటిని తయారు చేసే కంపెనీలకు ఇస్తామన్నారు.

# లగ్జరీ సెగ్మెంట్లో ఈవీల దూసుకుపోతున్నది

దేశీయంగా అత్యంత సంపన్నులు కాలుష్యకారక ఇంధనాలతో నడిచే వాహనాలతో పోలిస్తే క్రమంగా పర్యావరణహితమైన వాహనాల వైపు మళ్లుతున్నారు. దీనితో లగ్జరీ కార్ల విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వాటా పెరుగుతోంది. వాహన్ పోర్టల్ గణాంకాల ప్రకారం 2024 జనవరి-మే మధ్య కాలంలో లగ్జరీ సెగ్మెంట్లో 7 శాతంగా ఉన్న ఈవీల వాటా ఈ ఏడాది అదే వ్యవధిలో 11 శాతానికి చేరింది. ఏకంగా 66 శాతం వృద్ధి చెందింది. ప్రీ-ఓన్డ్ కార్ల మార్కెట్లో కూడా ఇదే ధోరణి కనిపిస్తోంది. 2025లో జూన్ నెలాఖరు వరకు అమ్ముడైన ఖరీదైన కార్లలో 10 శాతం వాటా ఈవీలదే ఉంటోంది. గతేడాది ఇదే వ్యవధిలో వీటి వాటా 5 శాతం లోపే నమోదైంది.

మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడిలాంటి దిగ్గజ సంస్థలు ఎప్పటికప్పుడు కొత్త మోడల్స్‌ను ప్రవేశపెడుతుండటం కూడా ప్రీమియం కస్టమర్లకు ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి నెలకొనడానికి కారణమని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. బీఎండబ్ల్యూ ఐఎక్స్1 మోడల్ గేమ్‌చేంజర్‌గా నిల్చిందని పేర్కొన్నాయి. ఇక, తమిళనాడులోని రాణిపేటలో 2026 తొలి నాళ్లలో భారీ ప్లాంటును ఏర్పాటు చేస్తున్నట్లు జాగ్వార్ ల్యాండ్ రోవర్ ఇటీవల ప్రకటించింది. ప్రాథమికంగా దీని వార్షికోత్పత్తి సామర్థ్యం 30,000 యూనిట్లుగా ఉంటుంది. ఇక అమెరికన్ దిగ్గజం టెస్లా కూడా భారత్‌లో విక్రయాలకు సిద్ధమవుతోంది. జూన్ 15న తొలి స్టోర్‌ను ముంబైలో ప్రారంభిస్తోంది. దీనితో ఎలక్ట్రిక్ వాహనాల విభాగం మరింత ఆసక్తికరంగా మారుతోంది. ప్రస్తుతం ఈవీలను ఎందుకు కొనాలి అనే సందేహం నుంచి బైటపడి ఏ ఈవీని కొనుక్కోవాలి అనే ఆలోచించే వైపు కొనుగోలుదార్లు మళ్లుతున్నట్లు మెర్సిడెస్ బెంజ్ ఎండీ సంతోష్ అయ్యర్ తెలిపారు. తాను రెండేళ్లుగా ఈవీని ఉపయోగిస్తున్నానని పేర్కొన్నారు.




# 8 బీమా కంపెనీలకు ఐఆర్‌డీఏఐ ఝలక్




ఆరోగ్య బీమా పాలసీల సెటిల్‌మెంట్స్ లోపాలపై బీమా నియంత్రణ, అభివృద్ధి మండలి (ఐఆర్‌డీఏఐ) మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో ఎనిమిది బీమా కంపెనీలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఈ కంపెనీలన్నీ క్లెయిమ్స్ సెటిల్‌మెంట్‌కు సంబంధించి గత ఏడాది మే నెలలో తాము జారీ చేసిన 'హెల్త్ ఇన్సూరెన్స్ మాస్టర్ సర్క్యులర్' నిబంధనలు తుంగలో తొక్కాయని పేర్కొంది. ప్రైవేట్ రంగంలోని నివా బూపా హెల్త్ ఇన్సూరెన్స్, స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్, కేర్ హెల్త్ ఇన్సూరెన్స్, మణిపాల్‌సిగ్మా హెల్త్ ఇన్సూరెన్స్, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ లొంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫసీ ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్‌తో పాటు ప్రభుత్వ రంగంలోని న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీకి కూడా ఈ నోటీసులు అందాయి. వచ్చే వారం చర్చ: ఈ నోటీసులకు ఇప్పటి వరకు ఐసీఐసీఐ లొంబార్డ్, న్యూ ఇండియా అష్యూరెన్స్ మాత్రమే సమాధానం ఇచ్చాయి. మిగతా కంపెనీలు ఇంకా సమాధానం ఇవ్వాల్సి ఉంది. వచ్చే వారం జరిగే ఐఆర్‌డీఏఐ బోర్డు సమావేశంలో ఈ అంశం చర్చకు రానుంది. బీమా కంపెనీలు ఇచ్చిన సమాధానాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటారు. జరిమానాలు లేదా పాలసీదారులకు వడ్డీతో సహా క్లెయిమ్స్ రిఫండ్ చేయమని ఆదేశించే అవకాశం ఉందని భావిస్తున్నారు

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# అప్పుడే నిర్ణయానికి రావొద్దు

**- విమాన ప్రమాద ప్రాథమిక నివేదికపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**





అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదిక విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 15 పేజీలతో ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడిరచింది. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడిరచింది. ఈ నివేదికపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దన్నారు. తుది నివేదిక వచ్చే వరకూ వేచి ఉండాలని సూచించారు. 'దీనిపై అప్పుడే మనం ఎటువంటి నిర్ధరణకు రాకూడదు. ప్రపంచంలోనే అత్యంత అద్భుతమైన, ప్రతిభ గల పైలట్లు, సిబ్బంది మన దగ్గర ఉన్నారు. పౌర విమానయానానికి వారు వెన్నెముక వంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి సేవలను నేను అభినందిస్తున్నాను. వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం మా ప్రభుత్వం పనిచేస్తుంది. ఇలాంటి సమయంలో ఎలాంటి నిర్ధరణకు రాకుండా తుది నివేదిక కోసం వేచిచూద్దాం' అని ఆయన అన్నారు. 'అనేక సాంకేతిక అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రస్తుతానికి ప్రాథమిక నివేదికి మాత్రమే వచ్చింది. ఈ నివేదికపై అప్పుడే ఓ నిర్ణయానికి రావడం తొందరపాటే అవుతుంది. తుది నివేదిక కోసం వేచి ఉండాలి' అని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు. మరోవైపు ప్రాథమిక నివేదికలో కీలక విషయాలు వెల్లడయ్యాయి. విమానం టేకాఫ్ అయ్యాక ఇంధన కంట్రోలర్ స్విచ్‌లు సెకన్ పాటు ఆగిపోయినట్లు వెల్లడిరచింది. పైలట్ ఎందుకు స్విచ్ ఆఫ్ చేసినట్లు మరో పైలట్‌ను ప్రశ్నించాడని, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరో పైలట్ సమాధానం ఇచ్చాడని నివేదికలో పేర్కొంది. కాక్‌పిట్‌లో ఇవే పైలట్ల ఆఖరి మాటలని తెలిపింది. తర్వాత పైలట్లు మేడేకాల్ ఇచ్చారని, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ స్పందించినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని వెల్లడిరచింది. ఈలోపే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఈ ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. పక్షి ఢీకొన్న ఆనవాళ్లు కూడా కన్పించలేదని నివేదికలో తెలిపింది. 'విమానం ప్రయాణించిన మార్గానికి సమీపంలో పక్షులు ఎగరలేదు. పక్షి ఢీ కొన్న ఆనవాళ్లు కూడా గుర్తించలేదు. వాతావరణ సంబంధిత సమస్యలు కూడా లేవు. ఆకాశం కూడా క్లియర్‌గా ఉంది. విజిబిలిటీ బాగుంది. గాలి స్వల్పంగా వీస్తోంది' అని తెలిపింది. అంతేకాదు, ప్రమాదం వెనుక ఎలాంటి కుట్ర కోణం లేదని తెలిపింది. విమానంపై దాడి జరిగినట్లు చెప్పేందుకు ఎలాంటి ఆధారాలూ కనిపించలేదని వివరించింది.




# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

- **హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం**
- **ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్**
- **విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి**
- **భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని ఉద్ఘాటన**

హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహా, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు. ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.



## ఈ నెల 14న భూమికి తిరిగి రానున్న

# శుక్లా సహా వ్యోమగాములు

- **కాలిఫోర్నియాలో ల్యాండ్ కాగానే క్వారంటైన్‌కు తరలింపు**
- **వారం రోజుల పాటు వారి ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించనున్న ఇస్రో వైద్యులు**

భారత వ్యోమగామి శుభాంశు శుక్లా భూమికి తిరిగి వచ్చిన అనంతరం వారం రోజుల పాటు క్వారంటైన్‌లో ఉండనున్నారు. యాక్సియమ్4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్‌ఎస్) వెళ్లిన శుభాంశు శుక్లా, ఆయనతో పాటు మరో ముగ్గురు వ్యోమగాములు ఈ నెల 14న భూమికి తిరిగి రానున్నారు. జులై 15న కాలిఫోర్నియా తీరంలో వారు ల్యాండ్ కాగానే వారిని ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు అధికారులు తెలిపారు. వ్యోమగాములు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించినందున భూవాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు వీలుగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడిరచారు. ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వారం రోజుల పాటు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారు. అంతేకాకుండా, అంతరిక్షంలో వ్యోమగాముల శరీరాలపై పడిన ప్రభావాన్ని కూడా వైద్యాధికారులు అధ్యయనం చేయనున్నారు.

# కోల్ కత్తా ఐఐఎంలో అత్యాచారం

- **ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థ ఐఐఎంలో ఘటన**
- **మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థిని**
- **తమ హాస్టల్ కు వస్తే కౌన్సెలింగ్ ఇస్తానన్న విద్యార్థి**
- **కూల్ డ్రింకులో మత్తుమందు.. స్పృహ కోల్పోయిన విద్యార్థినిపై అత్యాచారం**
- **నిందితుడ్ని అరెస్ట్ చేసిన పోలీసులు**



పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలకు సంబంధించిన వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా కోల్‌కతా లో మరో దారుణం చోటు చేసుకుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో చదువుతున్న ఓ విద్యార్థినిపై తోటి విద్యార్థి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాయ్స్ హాస్టల్ కు పిలిపించుకుని మరీ ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు బాధితురాలు ఆరోపించింది. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు ప్రకారం.. గత కొంతకాలంగా మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థినికి కౌన్సెలింగ్ ఇస్తానని చెప్పి అదే కళాశాలలో చదువుతున్న విద్యార్థి బాధితురాలిని బాయ్స్ హాస్టల్‌కు పిలిపించుకున్నాడు. అక్కడ ఆమెకు మత్తుమందు కలిపిన జ్యూస్ ఇచ్చి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఆమె స్పృహలోకి వచ్చాక తనపై అత్యాచారం జరిగిన విషయాన్ని గ్రహించింది. ఈ విషయంపై అతడిని ప్రశ్నించగా.. అత్యాచారం గురించి ఎవరికైనా చెప్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించినట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అఘాయిత్యానికి పాల్పడిన విద్యార్థిని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు విచారిస్తున్నారు. మరోవైపు ఈ ఘటనపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. రాష్ట్రంలో మహిళలకు భద్రత కరవైందంటూ తృణమూల్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయి. కాగా, 2024 ఆగస్టు 9న కోల్‌కతాలోని ఆర్‌జీకార్ ఆసుపత్రిలో సెమినార్ రూమ్‌లో ఒంటరిగా నిద్రిస్తున్న జూనియర్ వైద్యురాలిపై హత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కాగా ఆర్‌జీకార్ దవాఖాన డాక్టర్లు, వైద్య విద్యార్థులు సుదీర్ఘకాలం ఆందోళనలు నిర్వహించారు. ఘటన అనంతరం ఆసుపత్రి ఆవరణలోని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా సంజయ్‌ను ఆగస్టు 10న కోల్‌కతా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో కోల్‌కతాలోని సీల్దా కోర్టు..సంజయ్ రాయ్‌ని దోషిగా నిర్ధారించింది. ఈ మేరకు దోషికి జీవితఖైదు విధించింది. ఈ ఘటన మరవకముందే గత నెల చివర్లో ఓ న్యాయ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగిన విషయం తెలిసిందే. కస్బా పరిసరాల్లో కాలేజ్ క్యాంపస్‌లోనే విద్యార్థినిపై కొందరు అఘాయిత్యానికి పాల్పడ్డారు. ఇలా వరుస ఘటనలతో రాష్ట్రంలో మహిళల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# బెంగళూరు తొక్కిసలాట ఘటనకు వారే బాధ్యులు



ఐపీఎల్‌లో తొలి ట్రోఫీ నెగ్గిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) నిర్వహించతలపెట్టిన విజయోత్సవ ర్యాలీలో తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 50 మంది వరకూ గాయపడ్డారు. ఇక ఈ ఘటనపై జ్యుడీషియల్ కమిషన్ తాజాగా రిపోర్ట్ వెల్లడిరచింది. ఈ రిపోర్ట్‌ను కమిషన్ సీఎం సిద్ధరామయ్యకు సమర్పించింది. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన తొక్కిసలాట ఘటనకు ఆర్సీబీ, కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ నిర్వాహకులు డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులే బాధ్యులని వెల్లడిరచింది. క్రౌడ్‌ను కంట్రోల్ చేయడం సాధ్యం కాదని తెలిసినప్పటికీ వారు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారని పేర్కొంది. విధి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణంగా పేర్కొంది. ఈ ఘటనలో ప్రణాళిక, సమన్వయం, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌లో లోపాలపై కమిషన్ దాదాపు నెల రోజుల పాటూ విచారణ జరిపింది. ఘటనాస్థలిని సందర్శించి ప్రత్యక్ష సాక్షులు, పోలీసు అధికారులు, కేఎస్‌సీఏ అధికారులు, ప్రభుత్వ ప్రతినిధుల నుంచి వాంగ్మూలాలను నమోదు చేసింది. ఈ విచారణలో స్టేడియం వద్ద భద్రతా ఏర్పాట్లు సరిగా లేవని గుర్తించింది. అంతేకాదు స్టేడియం లోపల 79 మంది పోలీసు సిబ్బంది మాత్రమే ఉన్నారని తెలిపింది. స్టేడియం బయట ఒక్క పోలీసు, చివరికి అంబులెన్స్‌లు కూడా లేవని విచారణలో గుర్తించింది. అంతేకాకుండా, కీలక అధికారులు ఘటనపై తక్షణమే స్పందించడంలో విఫలమయ్యారని విచారణలో తేలింది. కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత నెల 4న నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది. తొక్కిసలాట ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తొలుత మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆర్సీబీ, కేఎస్‌సీఏ, డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఎఫ్ఆర్‌లు కూడా నమోదు చేశారు. ఆ తర్వాత ప్రభుత్వం న్యాయ విచారణకు ఆదేశించింది. ఇక ఈ ఘటన నేపథ్యంలో బెంగళూరు పోలీస్ కమిషనర్, మరో ఇద్దరు ఐపీఎస్ అధికారులు సహా ఐదుగురు పోలీసు అధికారులను తమ విధుల నుంచి ప్రభుత్వం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనలో ఇప్పటికే పలువురు అరెస్టయ్యారు.

# కుర్చీ దొరికితే వదలొద్దు

## `డీకే ఆసక్తికర వ్యాఖ్యలు



**బెంగళూరు: కర్ణాటకలో నాయకత్వ మార్పుపై ఊహాగానాలకు ఇప్పట్లో తెరపడేలా కనిపించడం లేదు. ఐదేళ్లూ సీఎంగా కొనసాగుతానంటూ సిద్ధరామయ్య పదేపదే చెబుతుండగా, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరోక్షంగా సీఎం కుర్చీపై తనకున్న ఆశలను చెప్పకనే చెబుతున్నారు. బెంగళూరు అడ్వకేట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కెంపేగౌడ్ జయంతి ఉత్సవాల్లో డీకే శివకుమార్ తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'కుర్చీ దొరికితే వదలొద్దు' అంటూ ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పలువురు లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా కూర్చోకపోవడాన్ని డీకే ప్రస్తావిస్తూ... 'ఇక్కడ చాలా మంది లాయర్లు సీట్లు ఖాళీగా ఉన్నా కూర్చోవడం లేదు. మేమంతా ఒక కుర్చీ కోసం తీవ్ర పోరాటాలు చేస్తుంటాం. కుర్చీ సంపాదించడం అంత సులభం కాదు. మీకు కూర్చునే అవకాశం వస్తే అందులో కూర్చోవాలి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని నవ్వుతూ వ్యాఖ్యానించారు. కర్ణాటకలో అధికార పోరాటం అంశాన్ని డీకే నేరుగా ప్రస్తావించనప్పటికీ 'చైర్' అనే పదాన్ని సందర్భోచితంగా ప్రస్తావించడంతో ఆడిటోరియంలో నవ్వులు వెల్లివిరిసాయి. కర్ణాటకలో 2023లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు అధికార పంపకాల విషయంలో సిద్ధరామయ్య, డీకే మధ్య ఒక అవగాహన కుదిరిందనే వాదన మొదట్నించీ వినిపిస్తోంది. మొదటి రెండున్నరేళ్లు సిద్ధరామయ్య సీఎంగా పగ్గాలు పట్టుకుంటే, తక్కిన రెండున్నరేళ్లు డీకే పగ్గాలు చేపడతారనేది ఆ ఒప్పందం. అయితే దీనిపై కాంగ్రెస్ పార్టీ అవునని కానీ కాదని కానీ ఇంతవరకూ తేల్చిచెప్పలేదు. దీనిపై సిద్ధరామయ్య గురువారంనాడు సూటిగా స్పందించారు. సీఎం సీటు ఖాళీగా లేదని, తాను ఐదేళ్లు అధికారంలో ఉంటానని తేల్చిచెప్పారు. నాయకత్వం అంశం అధిష్ఠానం వద్ద లేదని, అది పరిష్కారమైందని, కాంగ్రెస్ అధిష్ఠానం తనకు పూర్తి బాసటగా ఉందని చెప్పారు. ఢల్లీపర్యటన నుంచి తిరిగి వచ్చిన డీకే సైతం సిద్ధరామయ్య వ్యాఖ్యలపై ఆచితూచి స్పందించారు. 'హైకమాండ్ ఏమి చెప్పిందో సిద్ధరామయ్య ఇప్పటికే చెప్పారు. మీ ప్రశ్నలన్నింటికీ ఆయన సమాధానమిచ్చారు' అని డీకే అన్నారు. తనకు ఎలాంటి తొందరా లేదని, మీరెందుకు తొందర పడుతున్నారని మీడియాను ప్రశ్నించారు.**



# చత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయిన 23 మంది నక్సలైట్లు


సుక్మా: కరుడుగట్టిన 23 మంది నక్సలైట్లు ఇవాళ చత్తీస్‌ఘడ్‌లో లొంగిపోయారు. దీంట్లో మూడు జంటలు కూడా ఉన్నాయి. ఆ మొత్తం నక్సలైట్లపై సుమారు కోటి 18 లక్షల నజరానా ఉన్నది. సుక్మా జిల్లాలో ఆ నక్సల్స్ లొంగిపోయినట్లు సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. సరెండర్ అయిన నక్సల్స్‌లో 11 మంది సీనియర్ కేడర్ సభ్యులు ఉన్నారు. పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ నెంబర్ 1లో వాళ్లు ఉంటున్నారు. మావోయిస్టు ఐడియాలజీ, గిరిజనులపై నక్సల్స్ పాల్పడుతున అకృత్యాలను తట్టుకోలేక లొంగిపోయారని సుక్మా ఎస్పీ కిరణ్ చావన్ తెలిపారు. లొంగిపోయిన నక్సల్స్‌లో 9 మంది మహిళలు ఉన్నారు. లోకేశ్ అలియాస్ పొడియం బీమా, రమేశ్ అలియాస్ కల్మా కేసా, కవాసి మాసా, మడ్కమ్ హంగా, నుపు గంగి, పునెం దేవి, పరాస్కి పాండే, మాద్వి జోగా, నుప్పు లచ్చు, పొడియం సుక్రామ్, దుది బీమా.. ప్రతి ఒక్కరిపై 8 లక్షల నజరానా ఉంది. డివిజనల్ కమిటీ సభ్యుడిగా లోకేశ్ ఉన్నాడు. పీఎల్ఎల్ఏకు చెందిన బెటాలియన్ తగ్గిపోతున్నట్లు పోలీసులు చెప్పారు. సుక్మాబీజాపూర్ అంతర్ జిల్లా సరిహద్దుల్లో ప్రాబల్యం తగ్గినట్లు ఎస్పీ చావన్ చెప్పారు. నలుగురు నక్సల్ కేడర్‌పై 5 లక్షలు, మరొకరిపై మూడు లక్షలు, మరో ఏడు మందిపై లక్ష చొప్పున నజరానా ఉన్నట్లు చావన్ తెలిపారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
ఆదివారం-13- జూలై 2025




# తొమ్మిది సినిమాల నుంచి తీసేశారు

విద్యా బాలన్.. లెజెండరీ స్టేటస్ తెచ్చుకున్న బాలీవుడ్ కథానాయికగా. ఐతే తన పేరు చూస్తే ఆమె తమిళ అమ్మాయి అని అర్థమైపోతుంది. విద్య ఆహార్యం చూసినా దక్షిణాది లుక్ స్పష్టంగా కనిపిస్తుంది. కానీ ఆమె పుట్టి పెరిగింది ముంబయే కావడంతో అక్కడే సినిమాల్లో ప్రయత్నం చేసింది. స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. ఐతే సౌత్ సినిమాలకు సూటయ్యే కథానాయిక అయినప్పటికీ ఆమె ఇక్కడ పెద్దగా సినిమాలు చేయలేదు. తెలుగులో నందమూరి బాలకృష్ణతో 'యన్.టి.ఆర్', తమిళంలో అజిత్‌తో 'నేర్కొండ పార్వై' లాంటి సినిమాల్లో మాత్రమే కనిపించింది. అది కూడా కెరీర్లో లేటు వయసులో ఆమె ఇక్కడ ఈ చిత్రాలు చేసింది. ఐతే తనకు దక్షిణాది సినిమాల్లో నటించకూడదనేమీ లేదని.. కెరీర్లో ప్రైమ్‌లో ఉండగానే ఇక్కడ అవకాశాల కోసం ప్రయత్నించానని.. కానీ తాను ఖరారైన సినిమాలన్నింటి నుంచి ఒకేసారి తనను తీసేశారని విద్య తాజాగా వెల్లడిరచింది. గతంలో మోహన్ లాల్‌కు జోడీగా తాను ఒక మలయాళ సినిమాకు సంతకం చేశానని.. కొన్ని రోజులు చిత్రీకరణ కూడా జరిగిందని.. కానీ ఏవో కారణాలతో సినిమా మధ్యలో ఆగిపోయిందని విద్య చెప్పింది. ఐతే ఆ సినిమా ఆగిపోవడానికి తనే కారణం అని, తాను ఐరెన్ లెగ్ అని ప్రచారం చేశారని.. దీని వల్ల తాను అప్పటికే సంతకం చేసిన తొమ్మిది దక్షిణాది చిత్రాల నుంచి తనను తప్పించారని విద్య వెల్లడిరచింది.



# ప్యారడైజ్ వెనక్కు తగ్గడం లేదు

న్యాచురల్ స్టార్ నాని కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ది ప్యారడైజ్ షూటింగ్ ఊపందుకుంది. ఆ మధ్య పలు కారణాల వల్ల చిన్న బ్రేక్ ఇచ్చినప్పటికీ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల స్పీడ్ పెంచేశాడు. వచ్చే ఏడాది మార్చి 26 విడుదల తేదీ మారొచ్చనే వార్తల నేపథ్యంలో ఇవాళ లాంచ్ చేసిన విలన్ రాఘవ్ జుయల్ టీజర్ లో మరోసారి డేట్ ని స్పష్టంగా పేర్కొంటూ క్లారిటీ ఇవ్వడంతో నాని ఫ్యాన్స్ హమ్మయ్య అనుకుంటున్నారు. కేవలం ఒక రోజు గ్యాప్ తో రామ్ చరణ్ పెద్ది మార్చి 27 రానుండటంతో ఈ క్లాష్ గురించి ఇండస్ట్రీలోనే కాదు సాధారణ ప్రేక్షకుల్లోనూ ఆసక్తి నెలకొంది. ఇంకా చాలా టైం ఉంది కాబట్టి ఆలోగా ఏమైనా జరగొచ్చనే తరహాలో ఇంకో ఆరేడు నెలలు ఆగితే కానీ ఏ విషయం నిర్ధారణగా చెప్పలేం. గత కొన్నేళ్లలో ముందు చెప్పిన తేదీకి కట్టుబడ్డ ప్యాన్ ఇండియా మూవీ ఒక్కటి కూడా టాలీవుడ్ లో లేదు. కనీసం రెండు మూడు వాయిదాలు లేనిదే నిర్మాతలు హీరోలు ముందుకెళ్లడం లేదు. కానీ ది ప్యారడైజ్ అలా కాదు. అనౌన్స్ మెంట్ వీడియోలో ముందు స్లాట్ బుక్ చేసుకుంది. ఆ తర్వాత రామ్ చరణ్ పెద్ది లైన్ లోకి వచ్చింది. ఒకవేళ పరస్పరం తలపడాల్సి వస్తే రెండూ బాగుంటే బ్లాక్ బస్టరవుతాయనే నమ్మకాన్ని హిట్ 3 ఇంటర్వ్యూలలో నాని వ్యక్తం చేయడం చూశాం. హీరోకు ధీటుగా విలన్ పాత్రను డిజైన్ చేసిన శ్రీకాంత్ ఓదెల ఈసారి రాఘవ్ జ్యూయెల్ ని క్రూరమైన పెత్తందారీ పాత్రలో చాలా ఇంటెన్స్ గా చూపించబోతున్నాడట. కిల్ లో కిల్లర్ గా అదరగొట్టిన రాఘవ్ కు ఇది పెద్ద బ్రేక్ కానుంది. ఎందుకంటే ప్యారడైజ్ హిట్ అయితే తెలుగులో మంచి అవకాశాలు దక్కించుకోవచ్చు. ఇప్పటిదాకా టాలీవుడ్ తెరమీద రాని షాకింగ్ క్యారెక్టరైజేషన్ ని నానికి రాసుకున్న శ్రీకాంత్ ఓదెల దాన్ని తెరమీద ఎలా చూపిస్తాడనే ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో ఫుల్లుగా ఉంది. చిరంజీవి తో చేయబోయే తన నెక్స్ట్ మూవీకి ఇది బలమైన పునాది వేయాలనే కసితో శ్రీకాంత్ ఓ రేంజ్ లో ప్యారడైజ్ ని తీస్తున్నాడట.

# బుల్లితెరపై సర్ప్రైజ్ ఇచ్చిన తండేల్

హిట్టు కోసం చకోరపక్షిలా ఎదురు చూస్తున్న నాగచైతన్యకు తండేల్ రూపంలో సూపర్ సక్సెస్ దక్కడం ఫ్యాన్స్ ని సంతోషంలో ముంచెత్తింది. ఫిబ్రవరిలో రిలీజైన ఈ ఎమోషనల్ ఎంటర్ టైనర్ చైతుకు మొదటి వంద కోట్ల గ్రాసర్ గా నిలిచి మార్కెట్ ని నిలబెట్టింది. మరీ ఇండస్ట్రీ రికార్డులు బద్దలు కొట్టే స్థాయిలో కాకపోయినా డ్రైగా అనిపించే ఫిబ్రవరిలో అంత విజయం సాధించడం విశేషమే. అయితే అసలు ట్విస్టు ఇది కాదు. తండేల్ హోమ్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ అయ్యిందని చెప్పడానికి శాటిలైట్ టిఆర్పి రేటింగ్ నిదర్శనంగా నిలుస్తోంది. నిజానికి ఇంత రెస్పాన్స్ బహుశా ఫ్యాన్స్ ఊహించి ఉండరు.టీవీ వర్గాల రిపోర్ట్స్ ప్రకారం తండేల్ టెలివిజన్ ప్రీమియర్ 10.32 రేటింగ్ తెచ్చుకుంది. ఈ సంవత్సరం ఇలా డబుల్ డిజిటల్ తెచ్చుకున్న సినిమాలు రెండే. సంక్రాంతికి వస్తున్నాం 15.92 తో అగ్ర స్థానంలో ఉండగా పుష్ప 2 ది రూల్ 12.61 తో సెకండ్ ప్లేస్ లో ఉంది. ఇప్పుడు తండేల్ మూడో స్థానం తీసుకుంది. వెంకటేష్, బన్నీ సినిమాలతో పోలిస్తే చైతు మూవీ థియేట్రికల్ గా భీభత్సంగా ఆడలేదు. కానీ చిన్నితెరపై మాత్రం వాటితో పోటీ పడే స్థాయిలో పెర్ఫార్మ్ చేసింది. సముద్రం బ్యాక్ డ్రాప్, చైతన్య సాయిపల్లవిల జంట, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం వెరసి రీచ్ ఎక్కువ వచ్చేందుకు దోహదపడ్డాయి. ఒకపక్క శాటిలైట్ మార్కెట్ అంతకంతా పడిపోతోందని నిర్మాతలు టెన్షన్ పడుతున్న ట్రెండ్ లో తండేల్ కొచ్చిన నెంబర్లు ఉత్సాహాన్ని ఇచ్చేవే. కాకపోతే అన్ని సినిమాలకు ఇలాంటి ఫలితాలు ఆశించలేం. ఓటిటిలో నెల రోజులకే కొత్త చిత్రాలు స్ట్రీమింగ్ కు వస్తున్న నేపథ్యంలో యాడ్స్ తో కూడిన ప్రసారాన్ని చూసేందుకు ఎక్కువ శాతం ప్రేక్షకులు మొగ్గు చూపడం లేదు.





# రాజమౌళి మాత్రమే ఇలా చేయగలరు

బాహుబలి టెన్త్ యానివర్సరిని పురస్కరించుకుని ఇవాళ రీ రిలీజ్ అనౌన్స్ మెంట్ ఇచ్చారు. అయితే రెండు భాగాలను కలిపి ది ఎపిక్ పేరుతో విడుదల చేయనుండటం అంచనాలను ఎక్కడికో తీసుకెళ్తోంది. ఆరు గంటలకు దగ్గరగా ఉన్న కంటెంట్ ని మూడు గంటలకు కుదించడం అనేది పెద్ద సవాల్. పైగా బాహుబలి ది బిగినింగ్, ది కంక్లూజన్ లో అవసరం లేని ఎపిసోడ్లు, అక్కర్లేని పాటలు పెద్దగా ఉండవు. ఒకవేళ రెండు మూడు అనిపించినా మహా అయితే వాటి నిడివి అరగంటలోపే ఉంటుంది. అలాంటిది ఇప్పుడు సగానికి పైగా లెన్త్ కి కోత వేసి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇవ్వడమంటే ఆషామాషి కాదు. రాజమౌళి ప్రస్తుతం ఈ స్పెషల్ వెర్షన్ కోసమే ఒక ఎడిటింగ్ టీమ్ ని పురమాయించారట. అవసరమైన సన్నివేశాలు తీసేయకుండా, అభిమానుల నుంచి కంప్లయింట్ రాకుండా కొత్త బాహుబలి చూస్తున్న ఫీలింగ్ కలిగేలా ఏమేం చేయాలో పూర్తి ఇన్ పుట్స్ ఇస్తూ, క్రమం తప్పకుండా ప్రోగ్రెస్ ని చెక్ చేసుకునే పనిలో ఉన్నారట. మహేష్ బాబు 29 షూటింగ్ కి బ్రేక్ దొరికినప్పుడంతా బాహుబలి ది ఎపిక్ పనులు చూసుకుంటున్నారని తెలిసింది. అక్టోబర్ 31 డేట్ ఇచ్చేశారు కాబట్టి సెప్టెంబర్ లోగా పని పూర్తి చేసుకుని, ఫైనల్ కాపీ చెక్ చేసుకుని సెన్సార్ కు వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా ఒక కొత్త సినిమా తీయడంతో సమానం. ఒకవేళ బాహుబలి ది ఎపిక్ కనక బాక్సాఫీస్ దగ్గర వర్కౌట్ అయితే దీన్ని పెద్ద ఎత్తున వరల్డ్ మార్కెట్ లో రిలీజ్ చేసే ప్లానింగ్ ఉందట. ముఖ్యంగా ఆర్ఆర్ఆర్ తర్వాత రాజమౌళి సినిమాలకు జపాన్, చైనా లాంటి దేశాల్లో డిమాండ్ పెరిగింది. మన దగ్గర జరగలేదు కానీ అక్కడ ట్రిపులార్ డివిడిలు, బ్లూరే డిస్కులు విడుదల చేసేంత క్రేజ్ నెలకొంది. ఇప్పుడు బాహుబలి ది ఎపిక్ కొత్తగా వాళ్ళను మెప్పిస్తే మళ్ళీ కనకవర్షం ఖాయం. ఇప్పుడీ సింగల్ పార్ట్ కోసం ప్రత్యేక మార్కెటింగ్ ప్లాన్ సిద్ధమవుతోందట. ప్రభాస్, అనుష్క, రానాతో పాటు మెయిన్ క్యాస్టింగ్ అందరితో ప్యాన్ ఇండియా ప్రమోషన్లు చేసే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని టాక్.

# ఊహించని థ్రిల్లింగ్ అంశాలతో..

రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా ప్రజెంట్ చేస్తున్న రూరల్ కామెడీ ఎంటర్‌టైనర్ 'కొత్తపల్లో ఒకప్పుడు'. కేరాఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన చిత్రాల నిర్మాత ప్రవీణ పరుచూరి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పరుచూరి విజయ ప్రవీణ ఆర్ట్స్ ఈ ప్రాజెక్టును నిర్మిస్తోంది. గురువారం ఈ సినిమా ట్రైలర్‌ని లాంచ్ చేశారు. సావిత్రిని లోకల్ రికార్డ్ డ్యాన్స్ స్టూడియో ఓనర్ రామకృష్ణ ప్రేమిస్తాడు. ఒక రోజు సావిత్రి అతన్ని గడ్డివాము వద్ద కలవమని అడుగుతుంది. రామకృష్ణ చాలా ఉత్సాహంగా వెళ్తాడు. కానీ ప్రేమకథ ఇక్కడ షాకింగ్ మలుపు తిరుగుతుంది. అతని జీవితాన్ని గందరగోళంలోకి నెట్టివేస్తుంది. ఆ క్షణం నుండి ఊహించని మలుపులతో ఒక మిస్టీరియస్ డివైన్ ఎమెంట్ తెరపైకి రావడం చాలా ఆసక్తికరంగా ఉంది. గురుకిరణ్ బతులా రాసిన ఈ కథ ఊహించని థ్రింగ్ అంశాలతో చిత్రానికి ప్రత్యేకమైన ఫ్లేవర్‌ని తీసుకొచ్చింది. ప్రవీణ పరుచూరి సినిమాని అద్భుతంగా తెరకెక్కించారు. కీలకమైన పాత్రను కూడా పోషించారు. పాటలను మణి శర్మ స్వరపరిచారు. ఈ నెల 18న ఈ సినిమా విడుదల కానుంది అని చిత్ర యూనిట్ తెలిపింది.






# 14 రోజులు పరుగులు పెట్టాల్సిందే

హరిహర వీరమల్లు విడుదల ముంచుకు వస్తోంది. సరిగ్గా ఇంకో రెండు వారాల్లో పవన్ కళ్యాణ్ స్క్రీన్ మీదకు రాబోతున్నాడు. ఫ్యాన్స్ ఎగ్జైట్ మెంట్ సంగతేమో కానీ ప్రమోషన్ల పరంగా ఇంకాస్త స్పీడ్ పెంచాల్సిన అవసరం కనిపిస్తోంది. అభిమానుల అంచనాలు ఎలా ఉన్నా కామన్ పబ్లిక్ కి దీన్ని మరింత చేరువ చేయాలి. ఎంత పవర్ స్టార్ మూవీ అయినా సరే పబ్లిసిటీని మరీ తేలిగ్గా తీసుకోవడానికి లేదు. పెంచిన టికెట్ రేట్లతో మొదటి వారం రోజులు థియేటర్లు హౌస్ ఫుల్ కావాలంటే ఫ్యాన్స్ సరిపోరు. సాధారణ ప్రేక్షకుల మద్దతు అవసరం. అందులోనూ ఆలస్యం వల్ల హైప్ తగ్గిపోయిన టైంలో ఇది చాలా కీలకం.బిజినెస్ వ్యవహారాలు, థియేటర్ల పంచాయితీలు, ఇంటర్వ్యూలు గట్రా వ్యవహారాలతో బిజీగా ఉన్న నిర్మాత ఏఎం రత్నం ఫలితం మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు. రీ రికార్డింగ్ ఇంకా పూర్తయ్యిందో లేదో క్లారిటీ లేదు. కీరవాణి తండ్రి శివశక్తి దత్తా అనారోగ్యంతో కన్ను మూయడంతో ఎంత లేదన్నా రెండు మూడు రోజులు బ్రేక్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇది ఒకరకంగా ఒత్తిడి పెంచేదే. ఒకటి మినహాయించి పాటలు మరీ అద్భుతం చేయకపోవడంతో ఇప్పుడు ఆశలన్నీ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మీదే ఉన్నాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్ రేంజ్ లో ఉండాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అలా అయితేనే ఎలివేషన్లు పండుతాయి. బాక్సాఫీస్ దగ్గర చాలా గ్యాప్ ఉంది. కుబేర తర్వాత ఏ సినిమా ఆశించిన స్థాయిలో ఆడలేదు. కన్నప్ప కూడా ఫైనల్ గా చేతులు ఎత్తేసింది. తమ్ముడు గురించి చెప్పాల్సిన పని లేదు. ఓ భామ అయ్యో రామా, 100 లాంటివి ఏదో వండర్స్ చేస్తాయనే నమ్మకం లేదు కానీ డీసెంట్ టాక్ వచ్చినా చాలు ఎంతో కొంత ఫీడిరగ్ కు ఉపయోగపడతాయి. ముఖ్యంగా సుహాస్ సినిమాకు టాక్ బాగుంటే వారం పది రోజులు నెట్టుకొస్తాడు. ఆరు నెలల తర్వాత వస్తున్న టయర్ 1 హీరో సినిమా కావడంతో హరిహర వీరమల్లు మీద డిస్ట్రిబ్యూటర్లు పెద్ద పందేలు కాస్తున్నారు. వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టుకుంటే రికార్డుల వర్షమే. చూడాలి మరి ఏం చేస్తుందో.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆ సమయంలో భార్య ఫోన్ చేసినా లిఫ్ట్ చేయను



కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడో టెస్టులో తన అద్భుతమైన బౌలింగ్‌తో ఐదు వికెట్లు పడగొట్టి ఇంగ్లాండ్ బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీసిన భారత పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రా, మైదానం బయట కూడా తన చమత్కారంతో వార్తల్లో నిలిచాడు. మ్యాచ్ అనంతరం జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో అతను చేసిన ఒక సరదా వ్యాఖ్య ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్టు రెండో రోజు ఆట ముగిసిన తర్వాత జస్ప్రీత్ బుమ్రా మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. విలేకరులు అడుగుతున్న ప్రశ్నలకు సీరియస్‌గా సమాధానాలు ఇస్తున్న సమయంలో, అక్కడే ఉన్న ఒక విలేకరి ఫోన్ రింగ్ అవ్వడం మొదలైంది. దీంతో ఒక్కసారిగా అందరి దృష్టి అటువైపు మళ్లింది. ఆ సమయంలో బుమ్రా ఏమాత్రం తడుముకోకుండా, “ఎవరి భార్యో కాల్ చేస్తోంది. నేను మాత్రం ఫోన్ తీయను” అని నవ్వుతూ చమత్కరించాడు. అతని ఆకస్మిక స్పందనకు, చమత్కారానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఉన్నవారంతా ఒక్కసారిగా నవ్వేశారు. ఈ సరదా సన్నివేశానికి సంబంధించిన వీడియో క్షణాల్లోనే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు బుమ్రా సమయస్ఫూర్తిని, హాస్య చతురతను ప్రశంసిస్తూ కామెంట్లు పెడుతున్నారు. కేవలం మాటలతోనే కాకుండా, బుమ్రా తన బౌలింగ్‌తోనూ అదరగొట్టాడు. ఈ మ్యాచ్ మొదటి ఇన్నింగ్స్‌లో 74 పరుగులిచ్చి 5 కీలక వికెట్లు పడగొట్టాడు. దీంతో లార్డ్స్ గౌరవ సూచిక బోర్డుపై తన పేరును లిఖించుకున్నాడు. ఈ ఘనత సాధించిన 14వ భారత బౌలర్‌గా నిలిచాడు. అతని అద్భుత ప్రదర్శన వల్లే ఇంగ్లాండ్‌ను 387 పరుగులకు కట్టడి చేయగలిగారు. ఒకవైపు తన పదునైన బంతులతో ప్రత్యర్థులను బెంబేలెత్తిస్తూనే, మరోవైపు ఇలాంటి సరదా సంఘటనలతో అభిమానులను అలరించడం బుమ్రాకే చెల్లింది. ఈ సంఘటనతో “సీరియస్ బౌలర్” వెనుక ఒక “సరదా మనిషి” కూడా ఉన్నాడని మరోసారి నిరూపితమైంది.

# ఇంగ్లండ్‌లో గంభీర్ షాకింగ్ డెసిషన్..



భారత్, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. భారత జట్టు ఇంగ్లాండ్ పర్యటనలో ఉంది. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య 5 టెస్ట్ మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. సిరీస్‌లోని మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్ తర్వాత, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ జట్టులోని సీనియర్ ఆటగాళ్లకు జట్టులో స్థానం కల్పించాడు. కానీ, ఈ ఆటగాళ్లు తమ ప్రదర్శనతో ఎంతో నిరాశ పరిచారు. టీమిండియా, ఇంగ్లాండ్ మధ్య సిరీస్‌లో చివరి టెస్ట్ మ్యాచ్ జులై 31 నుంచి ఓవల్ మైదానంలో జరగనుంది. ఇటువంటి పరిస్థితిలో ఈ ముగ్గురు ఆటగాళ్ళు ఓవల్ మ్యాచ్‌లో ప్రదర్శన ఇవ్వకపోతే, వారు మళ్లీ టీం ఇండియా టెస్ట్ జెర్సీని పొందడం కష్టమనిపిస్తుంది. శార్దుల్ ఠాకూర్: టీమిండియా ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్ చివరిసారిగా 2023 సంవత్సరంలో టెస్టుల్లో ఆడే అవకాశం పొందాడు. అప్పటి నుంచి అతను నిరంతరం జట్టుకు దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు అతనికి ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తిరిగి వచ్చే అవకాశం లభించింది. లీడ్స్ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్‌కు ఆడే అవకాశం లభించింది. అక్కడ అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయడంలో విజయం సాధించాడు. ఆ తర్వాత ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో అతన్ని జట్టు నుంచి తొలగించారు. ఇప్పుడు సిరీస్ చివరి మ్యాచ్‌లో ఓవల్ మైదానంలో అతనికి అవకాశం లభించకపోతే, టెస్ట్‌లలో 33 ఏళ్ల ఆటగాడి కెరీర్ ముగిసిపోవచ్చు. శార్దూల్ ఇప్పటివరకు టీమిండియా తరపున 12 టెస్ట్ మ్యాచ్‌ల్లో 336 పరుగులు, 33 వికెట్లు పడగొట్టాడు. కరుణ్ నాయర్: భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు. 2. కరుణ్ నాయర్: భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన సిరీస్‌లో, కరుణ్ నాయర్ 8 సంవత్సరాల తర్వాత తిరిగి జట్టులోకి వచ్చే అవకాశం లభించింది. అలాగే, కోచ్ గౌతమ్ గంభీర్ ఇప్పటివరకు జట్టు టెస్టుల్లో ఆడే అవకాశం ఇచ్చాడు. కానీ, లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ టెస్టుల్లో అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్‌లో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో అతను 0 పరుగులకే ఔటయ్యాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కూడా ఆటగాడి బ్యాట్ పని చేయలేదు. ఇప్పుడు లార్డ్స్ పిచ్‌పై అతను ఎలా రాణిస్తాడో చూడటం ఆసక్తికరంగా ఉంటుంది. కరుణ్ నాయర్ టీం ఇండియా తరపున 8 టెస్టుల్లో 451 పరుగులు చేశాడు. రవీంద్ర జడేజా: టీమిండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా కూడా ఇంగ్లాండ్‌పై అనుకున్నంతగా రాణించలేకపోతున్నాడు. లీడ్స్, ఎడ్జ్‌బాస్టన్ రెండిరటిలోనూ జడేజా ఒక్కో వికెట్ పడగొట్టాడు. లీడ్స్ మైదానంలో అతను బ్యాట్‌తో రాణించలేకపోయాడు. అయితే, అతను ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన రెండు ఇన్నింగ్స్‌లలోనూ హాఫ్ సెంచరీలు చేశాడు. కానీ, ఓవల్‌లో అతను బాగా రాణించలేకపోతే, ఆ ఆటగాడికి మళ్లీ జట్టులో అవకాశం లభించడం కష్టమే అనిపిస్తుంది. అతను టీమిండియా తరపున 82 మ్యాచ్‌ల్లో 325 వికెట్లు పడగొట్టాడు. 3564 పరుగులు చేశాడు. ఈ కాలంలో 4 సెంచరీలు, 24 అర్ధ సెంచరీలు చేశాడు.



# మహిళల జట్టు ఘన విజయం

ఇంగ్లండ్ పర్యటనలో ఉన్న భారత మహిళజట్టు అదరగొట్టింది. ఇంగ్లండ్ గడ్డపై సిరీస్ కైవసం చేసుకొని హర్మన్‌ప్రీత్ సేన రికార్డు నెలకొల్పింది. ఐదు టి20ల సిరీస్‌లో భాగంగా బుధవారం రాత్రి ఇంగ్లండ్‌తో జరిగిన నాల్గో టి20లో భారతజట్టు ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 31 తేడాతో టి20 సిరీస్‌ను కైవసం చేసుకుంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 126 పరుగులు చేయగా.. అనంతరం భారతజట్టు 17ఓవర్లలో కేవలం 4వికెట్లు కోల్పోయి సునాయాసంగా లక్ష్యాన్ని ఛేదించింది. తొలుత అమన్‌జ్యోత్ కౌర్‌కి తోడు తెలుగమ్మాయి శ్రీచరణి కట్టుదిట్టంగా బౌలింగ్ చేశారు. మరోవైపు దీప్తి శర్మ, అరుంధతిరెడ్డి, రాధా యాదవ్ కూడా చెలరేగి బౌలింగ్ చేయడంతో ఇంగ్లండ్ జట్టు స్వల్ప స్కోర్‌కే పరిమితమైంది. సోఫియా డంక్లీ(22), బెల్మాంట్(20), ఆలిస్ కాప్సే(18) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. భారత బౌలర్లలో రాధా యాదవ్, శ్రీచరణికి రెండేసి, అమన్‌జోత్ కౌర్, దీప్తి శర్మ ఒక్కో వికెట్ తీశారు. ఛేదనలో భాగంగా స్మృతి మంధాన(32), షఫాలీ వర్మ(31) కలిసి తొలి వికెట్‌కు 56పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆ తర్వాత హర్మన్‌ప్రీత్, రోడ్రిగ్స్ కలిసి గెలుపు తీరాలకు చేర్చారు రోడ్రిగ్స్(24నాటౌట్), హర్మన్‌ప్రీత్ కౌర్(26) బ్యాటింగ్‌లో రాణించారు. అమంజోత్ కౌర్ రనౌట్ కాగా.. రీచా ఘోష్ మరో వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించింది. ఇంగ్లండ్ బౌలర్లలో షార్లెట్ డీన్, సోఫీ ఎక్లెస్టోన్, ఇస్సీ వాంగ్ తలో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రాధా యాదవ్‌కు లభించగా.. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా 12న ఐదో, చివరి టి20 మ్యాచ్ జరగనుంది.

# టైటిల్ పోరుకు స్పెయిన్ స్టార్

స్పెయిన్ స్టార్ కార్లోస్ అల్కరాస్ వింబుల్డన్‌లో ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన డిఫెండిరగ్ చాంపియన్.. హ్యాట్రిక్ టైటిల్‌కు రంగం సిద్ధం చేసుకున్నాడు. శుక్రవారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా)పై కార్లోస్ అల్కరాస్ 6-4, 5-7, 6-3, 7-6(8-6)తో విజయం సాధించాడు. సుమారు మూడు గంటల పాటు సాగిన సెమీస్ సమరంలో నాల్గో సీడ్ అమెరికన్.. యంగ్ స్పెయిన్ బుల్‌ను నిలువరించటంలో తేలిపోయాడు. 2023, 2024లో వింబుల్డన్ చాంపియన్‌గా నిలిచిన కార్లోస్ అల్కరాస్.. ముచ్చటగా మూడోసారి ఫైనల్‌కు చేరుకుని హ్యాట్రిక్ టైటిల్‌పై కన్నేశాడు. వరల్డ్ నం.1 జానిక్ సినర్ (ఇటలీ), టెన్నిస్ దిగ్గజం నొవాక్ జకోవిచ్ (సెర్బియా) తలపడుతున్న సెమీఫైనల్ విజేతతో కార్లోస్ అల్కరాస్ ఫైనల్లో పోటీపడనున్నాడు. ఫ్రెంచ్ ఓపెన్‌లో అసమాన విజయంతో వింబుల్డన్‌కు వచ్చిన కార్లోస్ అల్కరాస్ పచ్చికపై ప్రతాపం చూపిస్తున్నాడు. వింబుల్డన్‌లో వరుసగా 20వ మ్యాచ్‌లో గెలుపొందిన అల్కరాస్.. ఐదో సీడ్, అమెరికా ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్‌ను చిత్తు చేశాడు. టేలర్ ఫ్రిట్జ్ నాలుగు సెట్లలోనే చేతులెత్తేసినా.. అల్కరాస్‌కు మంచి పోటీ ఇచ్చాడు. 19 ఏస్‌లు కొట్టిన టేలర్ ఫ్రిట్జ్ 44 విన్నర్లు సాధించాడు. అల్కరాస్ 13 ఏస్‌లు, 58 విన్నర్లతో మెరిశాడు. నాలుగు సెట్లలో అల్కరాస్ సర్వ్‌ను టేలర్ ఒక్కసారే బ్రేక్ చేయగా.. స్పెయిన్ బుల్ ఆ పనిమూడు సార్లు చేశాడు. నాల్గో సెట్ టైబ్రేకర్‌కు దారితీయగా.. 8-6తో పైచేయి సాధించిన అల్కరాస్ ఐదో సెట్ అవసరం లేకుండానే ఫైనల్‌కు చేరుకున్నాడు. పాయింట్ల పరంగా 122-112తో అల్కరాస్ ఆధిపత్యం చూపించాడు.



# కొత్త చరిత్ర సృష్టించిన బుమ్రా



లార్డ్స్ టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రా భారత ఫాస్ట్ బౌలర్లకు ఇప్పటివరకు కలలో కూడా సాధ్యం కాని దాన్ని నిజం చేశాడు. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా, మూడో టెస్ట్ రెండో రోజు ఉదయం బంతి పట్టుకోగానే ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్‌లపై సునామీలా విరుచుకుపడ్డాడు. అతను ఈ ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు తీయడమే కాకుండా దిగ్గజ బౌలర్ కపిల్ దేవ్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి, జస్ప్రీత్ బుమ్రా తన కెరీర్‌లో 15వ ఐదు వికెట్ల ఘనతను పూర్తి చేసుకున్నాడు. దీనిలో స్పెషాలిటీ ఏంటంటే.. ఇది విదేశీ గడ్డపై బుమ్రా 13సార్లు ఐదు వికెట్లు తీసిన ఘనతను సాధించాడు. దీంతో అతను కపిల్ దేవ్‌ను వెనక్కి నెట్టాడు. కపిల్ దేవ్ పేరు మీద 12 సార్లు ఐదు వికెట్లను తీసిన ఘనత సాధించిన రికార్డు ఉంది. ఇప్పుడు బుమ్రా విదేశీ గడ్డపై అత్యధిక సార్లు ఐదు వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. విదేశీ గడ్డపై అత్యధిక ఐదు వికెట్ల ఘనతలు సాధించిన వారిలో జస్ప్రీత్ బుమ్రా టాప్ ప్లేసులో ఉన్నాడు. బుమ్రా తర్వాతి స్థానంలో భారత మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ ఉన్నాడు. అతను విదేశీ గడ్డపై 12 సార్లు ఐదు వికెట్లు తీశాడు. మూడో స్థానంలో భారత అత్యుత్తమ స్పిన్నర్లలో ఒకరైన అనిల్ కుంబ్లే నిలిచాడు.. తను 10 సార్లు ఈ ఫీట్‌ను నమోదు చేసుకున్నాడు. ఇక నాలుగో స్థానంలో టీమిండియా సీనియర్ పేసర్ ఇషాంత్ శర్మ ఉన్నాడు. అతను 9 సార్లు ఈ ఘనతను సాధించాడు. లార్డ్స్ మైదానంలో ఏదో ఒక రికార్డును తమ పేరు మీద నమోదు చేసుకోవాలని ప్రతి క్రికెటర్ కలలు కంటారు. కానీ బుమ్రా ఈ మైలురాయిని చేరుకున్న తర్వాత కూడా చాలా సైలెంటుగా కనిపించాడు. శుక్రవారం ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ సందర్భంగా తన స్పెల్‌లో జోఫ్రా ఆర్చర్‌ను అవుట్ చేసి అతను ఐదు వికెట్లు పూర్తి చేసుకున్నాడు. అది బుమ్రాకు ఆ ఉదయం లభించిన నాలుగో వికెట్. తన అద్భుతమైన బౌలింగ్ సాయంతో భారత్ ఇంగ్లాండ్‌ను 387 పరుగులకే కట్టడి చేసింది. రెండో రోజు ఆట ప్రారంభించిన ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికి 251 పరుగులతో ముందుకు సాగింది. జామీ స్మిత్, బ్రైడాన్ కార్స్ హాఫ్ సెంచరీలు సాధించారు. అయితే, ఆ తర్వాత ఇంగ్లాండ్ జట్టు భారత బౌలర్ల ముందు తడబడిరది.

# స్ట్రీట్ క్రికెట్‌కు కూడా సరిపోడేమో, బెస్ట్ ఫ్రెండ్ అని ఛాన్స్ ఇస్తే..

లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్ 11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన ఓ ప్లేయర్‌కు ఛాన్సిచ్చాడు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో మూడో మ్యాచ్ లార్డ్స్ మైదానంలో జరుగుతోంది. ఈ మ్యాచ్‌లో కూడా కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తనకు ఇష్టమైన ఆటగాడికి జట్టులో స్థానం కల్పించాడు. ఈ ఆటగాడి ప్రదర్శన చూసిన తర్వాత, ఆ ఆటగాడికి టీం ఇండియాలో అవకాశం రావడం కష్టమని తెలుస్తోంది. కానీ, ఇలాంటి పేవలమైన ఫాం తర్వాత కూడా ఆ ప్లేయర్ టీం ఇండియా ప్లేయింగ్ 11లో ఆడే అవకాశం పొందుతున్నాడు. కెప్టెన్ గిల్ అతనికి నిరంతరం తన జట్టులో అవకాశం ఇస్తున్నాడు. లార్డ్స్ మైదానంలో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ ప్లేయింగ్ 11లో, ఒక ఆటగాడికి బాగా రాణించకపోయినా ఆడే అవకాశం లభించింది. కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ ఐపీఎల్‌లో తన కెప్టెన్సీలో ఆడిన వాషింగ్టన్ సుందర్‌కు జట్టులో నిరంతర అవకాశాలు అందిస్తున్నాడు. కానీ, అతని ప్రదర్శనపై నిరంతరం ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో అతనికి బ్యాటింగ్, బౌలింగ్ రెండిరటిలోనూ అవకాశం లభించింది. కానీ, అతను రెండిరటిలోనూ అద్భుతంగా రాణించలేకపోయాడు. ఇంగ్లాండ్‌తో జరిగిన సిరీస్‌లో తొలి మ్యాచ్‌లో టీం ఇండియా ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. ఆ తర్వాత, ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ వాషింగ్టన్ సుందర్‌కు ప్లేయింగ్ 11లో స్థానం కల్పించాడు. కానీ, అతను బ్యాటింగ్, బంతితో బాగా రాణించలేకపోయాడు. ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో 42 పరుగులు, రెండవ ఇన్నింగ్స్‌లో 12 నాటౌట్‌గా నిలిచాడు. ఈ సంవత్సరం ఐపీఎల్‌లో శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఉన్న గుజరాత్ టైటాన్స్‌లో అతను సభ్యుడిగా ఉన్నాడు. ఈ ఆటగాడు 6 మ్యాచ్‌ల్లో కేవలం రెండు వికెట్లు మాత్రమే తీసుకొని 133 పరుగులు మాత్రమే చేశాడు. వాషింగ్టన్ సుందర్ కెరీర్ గురించి చెప్పాలంటే, అతనికి మూడు ఫార్మాట్లలో ఆడే అవకాశం లభించింది. ఇప్పటివరకు, అతను టీం ఇండియా తరపున 10 టెస్టులు, 23 వన్డేలు, 54 టీ20 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో 26 వికెట్లు, వన్డేలలో 24, టీ20లలో 48 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో టెస్టులలో 523 పరుగులు, వన్డేలలో 329, టీ20లలో 193 పరుగులు చేశాడు. అదే సమయంలో, అతనికి ఐపీఎల్‌లో 66 మ్యాచ్‌ల అనుభవం ఉంది. అతను ఐపీఎల్‌లో 511 పరుగులు, 39 వికెట్లు పడగొట్టాడు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in